

సీపీని కలిసిన దసరా ఉత్సవ సమితి

నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాను శనివారం కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు దూపం సంపత్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం కలిసి వెలుగుపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ధూపం సంపత్ మాట్లాడుతూ కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద నిర్వహిస్తున్న దసరా వేడుకలకు, రావణాసుర వధ కార్యక్రమానికి జిల్లాకు చెందిన మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ, తదితర ప్రజా ప్రతినిధులతో పాటు ఉత్సవాలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరవుతున్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను కోరినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఉత్సవ సమితి కన్వీనర్ బయ్య స్వామి ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్ ప్రతినిధులు గుల్లపల్లి రాజ్ కుమార్, చిలువేరు శ్రీనివాస్, గోరంటాల మనోహర్, సిద్దోజు శ్రీనివాస్, వేముల నాగరాజు, థామస్, ఓం ప్రకాష్ కొలారియా, రామ యాదగిరి, కేతిరి రాజశేఖర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-కాశిబుగ్గ

37వ డివిజన్ ఖిలా వరంగల్ తూర్పుకోటలో నిర్వహిస్తున్న సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవ ఏర్పాట్ల పనులను శనివారం ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఉత్సవాల సౌకర్యార్థం గ్రౌండ్ క్లీనింగ్‌తో పాటు లైటింగ్ సౌండ్స్ త్రాగునీటి ఏర్పాటు, తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.కోట కింద. గొల్లగండి ప్రాంతాల్లోని ఉత్తమ బతుకమ్మలను సెలెక్ట్ చేసి బహుమతులు ఇస్తామన్నారు. కార్యక్రమాల నిర్వహణకు బేడిద వీరన్న, బండారి శ్రీను, గన్నారపు రమేష్, జగదీష్ రాంబాబు సతీష్‌తో పాటు మరో ఐదుగురితో కమిటీ వేసినట్లు తెలిపారు. బిల్లా కిషోర్, ధర్మరాజు, రాజమల్లు, శ్రీధర్‌రెడ్డి, కుమార్, నరేందర్, నవీన్, వీరేశం, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టరేట్ హాలులో శనివారం కేంద్ర మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమ నేత గడ్డం వెంకటస్వామి 95వ జయంతి పురస్కరించుకుని వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి పెద్దపెల్లి నియోజక నుండి ఎమ్మెల్యేగా ఎన్నికై బడుగు బలహీనవర్గాలకు ఆశజ్యోతిగా, కార్మిక నాయకుడుగా, గొప్ప పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి ఆయన సేవలు వెలకట్టలేమని అన్నారు. వారి ఆశయ సాధనలో భాగమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించిందన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ శ్రీకాంత్, సూపరిండెంట్ మంజుల, కలెక్టరేట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

కళాకారునికి చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని తురకల సోమవారం గ్రామానికి చెందిన ఆకులపెల్లి కరుణాకర్ వరంగల్ జిల్లా కళాకారుడు గత కొంత కాలంగా అనారోగ్యం కారణంగా బాధపడుతున్నాడు. ఈ నేపథ్యం లో శనివారం చైతన్య కళా బృందం వారు రూ.7వేల ఆర్థిక సాయం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే పలు రకాల సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో తనవంతు పాత్ర పోషించి ప్రజలను చైతన్యం పరిచిన వారిలో కరుణాకర్ ఒక్కరని త్వరగా కోలుకోవాలని దేవుణ్ణి వేడుకున్నారు. కార్యక్రమంలో కళాకారులు వల్లందాసు లక్ష్మణ్, బరిగల వెంకన్న కందిక సుధాకర్, ఇజ్జగిరి గణేష్, గొలుసుల రంజిత్, గౌరారపు యుగేందర్, నరుకుడు రాజు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఎంపిడిఓ నల్లా శ్రీవాణి

నవతెలంగాణ-చెన్నారావుపేట

మనచుట్టూ వున్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఓ శ్రీవాణి అన్నారు. శనివారం మండలంలోని పుల్లయ్యబోడు గ్రామంలో డాక్టర్ సరోజన ఆధ్వర్యంలో వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ హాజరై మాట్లాడుతూ సీజనల్ వ్యాధులను దష్టిలో ఉంచుకొని వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఒక్కరూ వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామస్తులకు రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఉప్పరపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఇంటి పరిసరాలతో పాటు మురుగు గుంతలలో దోమల మందు పిచికారి చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ భవాని, ఎంపీఓ శ్రీధర్ రాజు, సిహెచ్ఓ భద్రయ్య,హెల్త్ సూపర్వైజర్ కీర్యా రామేల్, సబ్ యూనిట్ ఆఫీసర్ నందా, వైద్య సిబ్బంది కాంతి,వెంకట్ రెడ్డి, రమ,సరిత పాల్గొన్నారు.

పార్థివదేహంతో వైద్య విద్యార్థులకు ఉపయోగం

నవతెలంగాణ-కాశిబుగ్గ

వ్యక్తి మరణం అనంతరం పార్థివదేహాన్ని కాల్చడం పూల్చడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, మెడికల్ కాలేజీకి అప్పగించడం వల్ల బావి వైద్య విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలంగాణ నేత్ర అవయవ శరీరధాతల అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కోన్‌రెడ్డి మల్లారెడ్డి అన్నారు. గత నెల 25న మతి చెందిన ఆయిల్‌రెడ్డి (85) సంతాప సభను శనివారం ఉప్పరపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ అయిల్ రెడ్డి పార్థివదేహాన్ని వైద్య కళాశాలకు అప్పగించడం వల్ల వైద్య విద్యతో పాటు వైద్య పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ సందర్భంగా అయిల్‌రెడ్డి కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి శారీరదాన సర్టిఫికెట్ అందజేశారు. కార్యక్రమంలో అయిల్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఉపేంద్ర, రామ్మోహన్‌రెడ్డి, రాఘవరెడ్డి, బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి, లక్ష్మారెడ్డి, అసోసియేషన్ ప్రతినిధులు రాజమౌళి శంకర్‌రావు, రాజేంద్రప్రసాద్, నవీన్ పాల్గొన్నారు.

నెక్కొండ పోలీస్ స్టేషన్‌లో తనిఖీ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ సర్కిల్ పోలీస్ స్టేషన్లో నర్సంపేట ఏసిపి కిరణ్‌కుమార్ శనివారం తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా నెక్కొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది క్రమశిక్షణ, ఆరోగ్యం పరిస్థితులను తెలుసుకున్నారు. స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించడం, వారి సమస్యను తెలుసుకుని న్యాయం జరిగేలా చూడాలన్నారు. తనఖీ లో పోలీస్ స్టేషన్ రికార్డ్స్ పరిశీలించారు. రౌడీ షీటర్లు, అనుమానితులపై నిఘా పెంచాలని, కేసులను సత్వరమే విచారణ పూర్తి చేసి న్యాయం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. తనిఖీలలో సీఐ చంద్రమోహన్, ఎస్ఐ మహేందర్, హెడ్ కానిస్టేబుళ్ళు, కానిస్టేబుళ్లు ఉన్నారు.

ప్రజా పాలన అందించే దిశగా ప్రభుత్వం

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజా పాలన అందించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. మండలంలోని ఏబీ తండా గ్రామపంచాయతీ పరిధిలోనిలో గల పలు తండాల్లో శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి పలు రోడ్లను పరిశీలించారు. చుట్టు పక్కల తండాలకు రోడ్ల మరమ్మతులు, కొత్త సిసి రోడ్లు ఎక్కడెక్కడ వేయాలో అడిగితెలుసుకున్నారు. రెండు మూడు రోజుల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు దష్టికి తీసుకువెళ్లి మాట్లాడి సమస్యల గురించి వివరిస్తానని చెప్పారు. అతి తొందరలోనే పనులు మొదలయ్యేలా కషి చేస్తానని తండా వాసులకు చెప్పారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన అందించే దిశగా అడుగులు వేస్తామన్నారు. ప్రతిపక్షాల కుట్ర పూరిత విమర్శలకు తిప్పి కొడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తురుకల సోమారం మాజీ ఎంపీటీసీ ఎస్కే మహ్మద్ అలీ, తండా అధ్యక్షులు మాలోత్ రవి, మాలోత్ శ్రీనివాస్, రాజేందర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ

1

వరంగల్-ములుగు

ఆదివారం | అక్టోబర్ 06, 2024 | www.navatelangana.com

డీఎస్సీ సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పూర్తి

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని



నవతెలంగాణ-ములుగు

డీఎస్సీ 2023 సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందని జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణి నీ శనివారం తెలిపారు.2023 డీఎస్సీ ఫలితాల అనంతరం 1:3 నిష్పత్తిలో అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఒకటి నుండి 5వ తేదీ వరకు నిర్వహించాల్సి ఉండగా సర్టిఫికెట్ల పరిశీలన ములుగు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు, బాలికల పాఠశాల యందు ఏర్పాటు చేయడం జరిగిందనీ, ఇందులో భాగంగా 5వ తారీకు వరకు మొత్తం 433 అభ్యర్థుల సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయడం జరిగిందనారు. వెరిఫికేషన్ పూర్తి చేసిన అభ్యర్థుల ఫామ్స్ వెంటనే ఆన్లైన్‌లో సబ్మిట్ చేయబడిందని డీఈవో తెలిపారు.

'కొండా' వ్యాఖ్యలతో.. వేడెక్కిన రాజకీయం

ఆత్మరక్షణలో కాంగ్రెస్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ లక్ష్యంగా సినీ నటి సమంత, నాగచైతన్యల విడాకుల విషయం నేపథ్యంలో చేసిన వ్యాఖ్యలు రాజ కీయంగా దుమారం రేకెత్తించాయి. ఫైర్ బ్రాండ్‌గా పేరొందిన మంత్రి సురేఖ చేసిన రాజకీయ వ్యాఖ్యలతో సినీ పరిశ్రమలో ప్రకంపనలు రేగాయి. ఈ క్రమంలో సినీ నటుడు నాగార్జున, సమంత ఈ వ్యాఖ్యలను ఖండించిన నేపథ్యంలో సెలి బ్రిటీలు ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు. దీంతో మంత్రి సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, విచారణ వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మాజీ మంత్రి కేటీఆర్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని తెగేసి చెప్పారు. అయినా ఈ వ్యవహారంపై వాడి వేడి చర్చ జరుగుతూనే వుంది. ఒకవైపు ప్రభుత్వం నుండి, మరోవైపు టిపిసిసి పార్టీ వైపు నుండి ఇంటెలిజెన్స్ ద్వారా కూడా సమాచారం తెప్పించుకొని పరిస్థితిని అంచనా వేస్తున్నారు. ఈ విషయంలో మంత్రి సురేఖపై సినీ నటుడు నాగార్జున పార్టీ హైకమాండ్‌కు ఫిర్యాదు చేసినట్లు ప్రచారం జరుగుతుంది.

సినీ పరిశ్రమలో ప్రకంపనలు

మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు సినీ పరిశ్రమలో ప్రకంపనలు సృష్టించాయి. మంత్రులు తమ రాజకీయాల కోసం సినీ పరిశ్రమకు చెందిన వారిపై నిరాధార ఆరోపణలు చేయడం పట్ల అగ్ర నటులు తీవ్రంగా స్పందించారు. ఈ విషయంలో సినీ పరిశ్రమ యావత్తు ఏకతాటిపైకి వచ్చినట్లు కనిపిస్తుంది. ఇదిలావుంటే సినీ పరిశ్రమలో భిన్నమైన వాదనలు కూడా వినిపించడం గమనార్హం. దర్శకుడు రాంగోపాల్ వర్మ సమంతకు



అనుకూలంగానే 'కొండా' వ్యాఖ్యలున్నాయని వ్యాఖ్యానించడం మరింత చర్చనీయాంశంగా మారింది. సినీనటుల వివాహాలు, విడాకులపై రకరకాల ప్రచారం జరగడం ముందు నుండి వస్తున్నదే. మంత్రి సురేఖ వ్యాఖ్యలు మాజీ మంత్రి కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యానించినా, ఇందులో నాగచైతన్య, సమంతల విడాకుల నేపథ్యాన్ని బహిరంగంగానే పేర్కొనడం ఆ కుటుంబాన్ని బజారుకీడ్చినట్టయ్యింది. ఏదేమైనా మంత్రి సురేఖ విచారం వ్యక్తం చేయడం, వ్యాఖ్యలు వెనెక్కి తీసుకోవడం జరిగినా, ఈ వ్యాఖ్యల వేడి అంత తొందరగా సమసిపోయేట్టు లేదు.

ఆత్మరక్షణలో కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీ మంత్రి సురేఖ వ్యాఖ్యలతో ఆత్మ రక్షణలో పడినట్టు కనిపిస్తుంది. సినీ పరిశ్రమలోని అగ్రహీరోలంతా మంత్రి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించడం, రాజకీయ నేతలు వారి రాజకీయాల కోసం సినీ నటుల పేర్లను వినియోగించుకోవడం పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో టిపిసిసి నష్టనివారణ చర్యలు చేపట్టిన క్రమంలోనే మంత్రి సురేఖ తన వ్యాఖ్యలను వెనెక్కి తీసుకున్నారని తెలుస్తుంది. ఏదేమైనా దీనిపై మంత్రి సురేఖపై పరువు నష్టం కేసు వేయడం, మరోవైపు మాజీ మంత్రి కేటీఆర్ సైతం పరువు నష్టం కేసు వేయడంతో ఆ కేసులను న్యాయ పరంగా ఎదుర్కోవడానికి మంత్రి సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఏదేమైనా ఫైర్‌బ్రాండ్‌గా రాజకీయాల్లో పేరున్న మంత్రి కొండా సురేఖ మరోమారు తన వ్యాఖ్యలతో రాజకీయాలను వేడెక్కించారు.

'కొండా'కు ప్రతికూలమా..?

తాజా రాజకీయ పరిణామాలను పరిశీలిస్తే మంత్రి సురేఖ చేసిన వ్యాఖ్యలతో ఏర్పడ్డ రాజకీయ వివాదం చిలికిచిలికి గాలివానగా మారుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. దసరా పండగ నేపథ్యంలో మంత్రి వర్గ విస్తరణ వుండే అవకాశముందని ప్రచారం జరుగుతున్న తరుణంలో మంత్రి సురేఖ వివాదాస్పద వ్యాఖ్యలతో మంత్రి వర్గం నుండి సురేఖను తొలగిస్తారన్న ప్రచారం సైతం జరుగుతుంది. ఇందులో వాస్తవముందో, లేదో తెలియకపోయినా ప్రచారం మాత్రం జరుగుతుంది. మహిళా మంత్రి చేసిన వ్యాఖ్యలు అనవసర వివాదాన్ని రాజేయడంతో ఇది ఎంత మేరకు ప్రభుత్వ, పార్టీ ప్రతిష్టకు భంగకరంగా పరిణమించిందో తెలుసుకునే ప్రయత్నంలో ప్రభుత్వ, పార్టీ వర్గాలున్నాయి. ఏదేమైనా దీనిపై అటు పార్టీగాని, ఇటు ప్రభుత్వం గాని ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. కాంగ్రెస్ ప్రతిపక్షంలో వున్న సందర్భంలో కేటీఆర్‌పై నాటి పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పలుమార్లు సినీనటి రకుల్ ప్రీత్‌సింగ్ పేరును ప్రస్తావిస్తూ విమర్శలు గుప్పించిన విషయం విదితమే. నిర్దిష్టమైన ఆధార లున్నాయా ? లేవా ? అన్న విషయం అటుంచితే బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్‌ను లక్ష్యంగా చేసుకొని ఉద్దేశపూర్వకంగానే ఈ వ్యాఖ్యలు చేసినట్టు కనిపిస్తుంది. ఈ వివాదానికి ఎలా ఫుల్‌స్టాప్ పెట్టాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వం, ఇటు టిపిసిసి తర్జన భర్జన పడుతున్నట్లు తెలుస్తుంది.



హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించాలి

జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అప్పయ్య

నవతెలంగాణ-ములుగు

హెచ్ఐవి, ఎయిడ్స్‌పై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశం గదిలో హెచ్ఐవి ఎయిడ్స్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శనివారం ఇంటెన్స్ ఫైడ్ ఐఇసి క్యాంపియన్ గోడపత్రిక ఆవిష్కరణ, సమీక్షా సమావేశం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అల్లెం అప్పయ్య హాజరై మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్‌పై గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్న కార్యక్రమాల గురించి సమీక్షిస్తూ ఇటీవల ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో ఉన్న ఏంఎల్హెచ్పి లందరికీ హెచ్ఐవి టెస్టింగ్ విధానంపై శిక్షణ ఇచ్చినట్టు తెలిఆపరు. గ్రామీణ స్థాయిలో కూడా వారి సేవలు వినియోగించుకోవాలన్నారు. ములుగు, ఏటూర్ నాగారం ఐసిటిసి సెంటర్‌లలో హెచ్ఐవి పరీక్షలు విసతంగా నిర్వహించాలని తెలిపారు. క్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భవ్యశ్రీ, డిపిఎం సాంబయ్య, దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, సిఎస్ఓ సారయ్య డిఎండిఓ సాయి పాల్గొన్నారు.



తాగునీటి సమస్య పరిష్కరించాలి

పంచాయతీ కార్యదర్శికి వినతి

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం బొల్లారం గ్రామంలో సంవత్సరాల కాలం నుండి నెల కొన్న తాగునీటి, ఇతర ఇంటి అవసరాల నీటి సమస్యలు పరిష్కరించాలని, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వాజేడు మండల అధ్యక్షులు కుర్సం ప్రవీణ్ ఆధ్వర్యంలో మురుమూరు గ్రామ పంచాయతీ ఆఫీస్‌లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెజ్జరీ దామోదర్ మాట్లాడుతూ వాజేడు మండలం బొల్లారం గ్రామంలో మిషన్ భగీరథ నీటిజాడ లేదని, వాటర్ ట్యాంక్ నిరూపయోగంగా వుందని, పంచాయతీ నీరు సైతం ప్రతి ఇంటికి అందక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూఎస్, పంచాయతీ శాఖల అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే అధికారులు స్పందించి గ్రామాలలో నెలకొన్న మంచినీటి సమస్య పరిష్కరించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజనసంఘం మండల అధ్యక్షులు కుర్సం ప్రవీణ్, బాడిశ ఆనంద్, పూనెం కష్ణ బాబు, శ్యామల వీరయ్య పాల్గొన్నారు.

కీటక జనిత వ్యాధులను నియంత్రించాలి

డాక్టర్ అమర్ సింగ్ నాయక్

నవతెలంగాణ-వరంగల్

కీటక జనిత వ్యాధులను నియంత్రించాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అదనపు సంచాలకులు మలేరి యా ఫైలేరియా డాక్టర్ అమర్ సింగ్ నాయక్ అన్నారు. వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో శనివారం కీటక జనిత వ్యాధుల నియంత్రణ సిబ్బందితో జరిగిన సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో డెంగ్యూ కేసులు నమో దవుతున్న దష్ట్యా డివిజన్ల వారీ గా కీటక జనిత వ్యాధుల నియంత్రణకు చేపడుతున్న చర్యల గురించి వివరాలు తెలుసుకొని చేపట్టాల్సిన నివారణ చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలలోని సంబంధిత శాఖలను సమన్వ యం చేసుకొని అంటీ లార్వా ఆపరేషన్స్ చేపట్టా లని తెలిపారు. డెంగ్యూ కేసు నమోదైన ఇంటి చుట్టు పక్కల 50 ఇండ్లలో పైరిత్రం స్ప్రే చేయాలని, నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయాలని సూచించారు. సాయంత్రం వేళ ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.వ్యాధి నమోదు అయిన ప్రాంతాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని, సిబ్బంది ఇంటింటి జర సర్వే నిర్వహించాలని అన్నారు.వ్యాధి లక్షణాలతో ఉన్న వారి నుండి రక్తనామూ నాలను సేకరించాలని తెలిపినారు. జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సిబ్బం ది అప్రమత్తంగా ఉండి తగు సేవలు అందించాలి.అదేవిధంగా ప్రతిరోజు సబ్ సెంటర్ల నుండి అన్ని మెడికల్ ఇన్స్టిట్యూషన్స్ నుండి వ్యాధిగ్రస్తుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలి. ఎవరైనా తమ విధు లను నిర్లక్ష్యం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ కె వెంకటరమణ డాక్టర్ లలిత దేవి మాట్లాడుతూ ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు కల్పిస్తూ దోమల నియంత్రణ కోసం తగు జాగ్రత్తలు తీసు కొని వ్యాధులకు గురికాకుండా ఉండాలని తెలి పినారు. ఎవరికైనా వ్యాధి లక్షణాలు గనుక ఉన్నట్టయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా రక్త పరీక్షలు చేసుకొని తగు చికిత్సలు చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య ఎంట మాలజీ టీం ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ పద్మశ్రీ, డాక్టర్ మదన్ మోహన్, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ గోపాలరావు,డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మోహన్ సింగ్, డెమో అశోక్ రెడ్డి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇన్చార్జి ఏ ఎమ్ ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ-సంగెం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక కార్యచరణతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తూ మత్స్యకారుల సంక్షేమానికి పాటు పడుతున్నారని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఏల్గూర్ రంగంపేట చెరువులో శనివారం ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పండుగలా జరుపుతున్నదని, ముదిరాజ్ కులస్తులను అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కషి చేస్తున్నదని అన్నారు. గత పాలకులు ప్రచార ఆర్భాటం తప్ప మత్స్యకారులను ఆదుకున్నది ఏమీ లేదని అన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న చెరువులో చేపలను పెంచడానికి చేప పిల్లలను ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో పంపిణీ చేస్తున్నదని అన్నారు. మత్స్యకారులు ప్రత్యేక శ్రద్ధతో చెరువులలో కుంటలలో చేపల పెంపకం చేయాలని, పెరిగిన చేపలను అమ్మకం చేసి మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. చేపల వేట కోసం వెళ్లిన మత్యువాత పడిన మత్స్యకారులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్, కాంగ్రెస్ నాయకులు మాధవరెడ్డి, జనగాం రమేష్ అంజన్ రావు, కిషోర్ యాదవ్, మెట్టుపల్లి రమేష్, గుగులోత్ వీరమ్మ, మడత కేశవులు, మత్స్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి

అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలను సక్రమంగా, మరింత సమర్థవంతంగా అమలు చేయడానికే ఫ్యామిలీ డిజిటల్ కార్డులు కాంగ్రెస్ ప్రజా



ప్రభుత్వం జారీ చేస్తున్నదని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు రూపకల్పనకు సంబంధించిన పైలెట్ ప్రాజెక్టు సర్వే మండలంలోని కష్టానగర్ గ్రామంలో జరుగుతుండగా ఎమ్మెల్యే రేవూరి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వన్ స్టేట్ వన్ కార్డు ఆలోచనతో చేపట్టిన ఈ బహుళ ప్రయోజన కార్డుల జారీ ప్రక్రియను ప్రజలంతా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. 3 నుంచి 7వ తేదీ వరకు పైలెట్ ప్రాజెక్టుగా పరకాల నియోజకవర్గం నుండి కష్టానగర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసి సమగ్రంగా ప్రతి ఇంటి నుండి ఖచ్చితమైన సమాచారం సేకరించాలని అధికారులను కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీందర్, తహసిల్దార్ రాజకుమార్, ఎంపిఓ కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి ఖలీల్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో శనివారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1998అక్టోబర్ 2న ఆత్మగౌరవం, సమానత్వం, కులం నిర్మూలన, లక్ష్యాలతో సంఘం ఏర్పడిందన్నారు. కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అక్టోబర్ 2 నుండి 7వరకు వారోత్సవాలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చిందన్నారు. గడచిన 26ఏండ్ల ఉద్యమ ప్రస్థానంలో దళితులు ఎదుర్కొంటున్న అసమానతలు, దాడులు, దౌర్జన్యాలు, కులాంతర మతాంతర వివాహ దంపతులపై హత్యలు, దౌర్జన్యాలపై నిరంతరం కెవిపిఎస్ పోరాడుతున్నదని, ప్రజలు ఉద్యమాలలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం సాధన, గ్రామాల్లో దళితులకు రెండు ఎకరాల శ్మశాన స్థలం కేటాయించడం, కరెంటు బిల్లు 200 యూనిట్లు ఉచిత కరెంటు సాధించిందన్నారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్



1989 సాధించిందన్నారు. కులాంతర, మతాంతర వివాహ జంటలకు 10లక్షల నగదు కెవిపిఎస్ సాధించిన విజయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాదాసి యాకూబ్, మునిగే కుమార్ స్వామి, దుబ్బెర సురేందర్, సమ్మయ్యతదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులన్నీ ఒకేచోట లభ్యం

ఇందిరా మహిళాశక్తిని సద్వినియోగపరచుకోవాలి

నెక్కొండలో స్పార్క్ మార్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి

నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరా మహిళాశక్తి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నెక్కొండకు చెందిన కొంకాల సతీష్ యూనియన్ బ్యాంకు పక్కన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్పార్క్ మార్ట్ జనరల్ స్టోర్‌ను ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శనివారం ప్రారంభించారు. ప్రజలకు నిత్యవసరంగా దొరికే సరుకులన్నీ ఒకే చోట దొరికితే వినియోగదరులకు శ్రమతో పాటు సమయం ఆదా అవుతుందని ఎమ్మెల్యే అన్నారు. మార్ట్‌ను ప్రారంభించి కొంకాల సాంబయ్య, సతీష్‌లకు శుభాకాంక్షలు తెలిపి సరుకులు కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కోర్టు ఏజిపి బండి శివకుమార్, ఆలయ కమిటీ చైర్మన్లు కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, బెజ్జంకి వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, నాయకులు చెన్నకేశవులు, సాయి కష్ణ, వెంకట సుబ్బారెడ్డి, డైరెక్టర్లు మహిపాల్ రెడ్డి, రమేష్, ఖలీల్, సింగం ప్రశాంత్, షబ్బీర్ , అన్వర్, అఫ్జల్ పాల్గొన్నారు.



దుర్గామాతకు ఎమ్మెల్యే దొంతి పూజలు

నెక్కొండ మండల కేంద్రంలో అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలనంతరం దేవాలయం ప్రక్కన ఏర్పాటు చేసిన దుర్గామాతకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రావుల నరసింహారెడ్డికి పరామర్శ

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల నరసింహారెడ్డినీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న నరసింహారెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట పార్టీ నేతలు పాల్గొన్నారు.

విజ్ఞానంతోనే ఉన్నత శిఖరాలను సాధిస్తారు

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితా దేవి



నవతెలంగాణ-పరకాల

విద్యార్థులు విద్య, విజ్ఞానంతోనే ఉన్నత శిఖరాలను సాధిస్తారని జిల్లా వైద్య అధికారి డాక్టర్ లలితాదేవి అన్నారు. శనివారం పట్టణంలోని స్థానిక ఆర్ఆర్ గార్డెన్‌లో ఎస్‌వి జూనియర్ కళాశాలలో వెల్‌కం పార్టీ వేడుకలను కళాశాల చైర్మన్ డాక్టర్ సిరికొండ శ్రీనివాస చారి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ లలితాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి భవిష్యత్తు కోసం విద్యనే ప్రామాణికంగా తీసుకొని ఎంచుకున్న రంగంలో రాణించేలా చదవాలన్నారు. పట్టుదలతో సాధించాలనే జిజ్ఞాస, కోరిక ఉన్నప్పుడు ఏదైనా సాధిస్తామని అందుకు మన ప్రణాళిక ,గమ్యం ముఖ్యమని అన్నారు. నేను ఈ స్థాయిలో నిలబడడానికి కారణం ఎస్వీ కళాశాల అధినేత డాక్టర్ సిరికొండ శ్రీనివాసచారి అని అన్నారు. విద్యార్థులు ఎప్పుడు క్రమశిక్షణతో ఉన్నత విలువలను నేర్చుకున్నప్పుడే జీవితంలో స్థిరపడతామన్నారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయగా కళాశాల కరస్పాండెంట్ సిరికొండ శోభారాణి, డాక్టర్ లలితాదేవి, విద్యార్థులు, అధ్యాపక బృందం ఆటపాటలతో అలరించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి గోపాల్ ,కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిరికొండ అభితేజ, డాక్టర్ అనూహ్య, వైస్ ప్రిన్సిపాల్ శివాజీ గణేష్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రావణవధను తీవ్రంగా ఖండిస్తున్నాం



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి ప్రాంగణంలో దసరా పండుగ రోజు నిర్వహించబోయే, రావణ వద్ద కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం అధికార ప్రతినిధి తుముల సదానందం అన్నారు. మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ అధికారులకు వినతిపత్రం అందజేస్తూ, మాట్లాడారు. బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో రావణ వద కార్యక్రమం చేసి అంబేద్కర్ ఆశయాలను హేళన చేసినట్టు అని, అంబేద్కర్ సిద్ధాంతాలను కించపరిచినట్లు అవుతుందని ఇది ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ విరుద్ధంగా ఇలాంటి కార్యక్రమాలు చేసినట్లయితే చట్టపరంగా అలా చేసినవారిపై చర్య తీసుకోవాలని కోరుతూ స్థానిక ఎస్సై గోదారి రాజకుమార్, ఎంపీడీవో విజయ్ణకుమార్, మండల రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేస్తూ మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చేరాలు, నాయకులు శనిగరపు వెంకటేష్, కడారి రాజేందర్, సాతురి రాజమౌళి, గొర్రె థామస్, పెండ్యాల సుదర్శన్, గంగారపు పాపయ్య, సాతూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా స్థావరాలపై దాడులు



నవతెలంగాణ-శాయంపేట

ప్రభుత్వ నిషేధిత నాటుసారా స్థావరాలపై పరకాల సబ్ డివిజన్ పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా శనివారం సూర్యనాయక్ తండాలో పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి, కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ దాడుల్లో 1500 లీటర్ల బెల్లం పానకం లభ్యం కాగా అక్కడే ధ్వంసం చేశారు. 35 లీటర్ల నాటుసారా, నాలుగు కిలోల బెల్లం, పటిక లభ్యం కాగా స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. నాటు సారా తయారు చేస్తున్న సూర్యనాయక్‌తండాకు చెందిన బానోతు శోభన్, మాలోతు రాజేందర్, జర్పుల లచ్చు, మమత, లావుడ్య జమ, శ్రీనివాస్, మాలోతు రాజులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. అనంతరం ఏసీపీ కిషోర్‌కుమార్ మాట్లాడుతూ నాటుసారా తయారు చేసిన, విక్రయించిన పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. తయారీదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను నిలిపివేస్తామన్నారు. నాటుసారా తయారు చేయడం వలన మద్యానికి బానిసైన ఎంతోమంది యువకులు మరణించడంతో చిన్న వయసులోనే మహిళలు వితంతువులుగా మారుతున్నారని గ్రామస్తులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. నాటుసారా తయారీ మానివేసి కుటీర పరిశ్రమలు స్థాపించుకొని ఆర్థికంగా ఎదగాలని అన్నారు. ఈ దాడుల్లో సీఐలు క్రాంతి, సంతోష్, పి.రంజిత్‌రావు, ఎక్సైజ్ సీఐలు తాతాజీ, రమేష్ చంద్ర, సబ్ డివిజన్ పరిధిలోని నలుగురు ఎస్సైలు, 40 మంది సిబ్బంది కార్డెన్ సెర్చ్‌లో పాల్గొన్నారు.

రైతులకు రైతు భరోసా కల్పించాలి

నవతెలంగాణ-నడికూడ

ఖరీఫ్ సీజన్ పూర్తయిన రైతుబంధు రాక రైతులు పెట్టుబడి కోసం ప్రైవేటు వ్యాపారుల వద్ద నుంచి అధిక వడ్డీకి అప్పులు చేయవలసి వస్తుందని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రైతుభరోసా రూ.15 వేలు ఇస్తానని చెప్పి పది నెలలు అవుతున్న ఇప్పటికి రైతు భరోసా అందక రైతులు భార్య బిడ్డలపై ఉన్న బంగారాన్నితాకట్టు పెట్టి వ్యవసాయం చేస్తున్నారు. మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే రైతులకు రైతు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈనెల 9న కలెక్టరేట్ వద్ద నిరసన దీక్ష



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే డీఎస్సీ నియామ కాలు చేపట్టాలని ఎంఎస్‌పీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బండారి సురేందర్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎంఎస్‌పీ జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పీ హనుమకొండజిల్లా అధ్యక్షులు బండారి సురేందర్‌మాదిగ మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుఅనంతరం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకఆర్డినెన్స్ తీసుకువచ్చి ఉద్యోగ నియామకాలు చేస్తానని తెలంగాణలో మొట్టమొదటి ముఖ్యమంత్రిగా పేరు చేసుకుంటానని తెలిపిన విషయాన్ని గుర్తు చేశారు. డీఎస్‌సీ నియామకాలను ఎస్సీ వర్గీకరణ అమలు చేసిన తర్వాతనే ని యమకాలు చేయాలని మందకృష్ణమాదిగ పిలుపుమేరకు ఈ నెల 9వ కలెక్టరే ట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సురేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆరెపల్లి పవన్‌మాదిగ, నందిపాక అరవింద్ మాదిగ, మట్టెడ మహేందర్‌మాదిగ, మట్టెడ ప్రేమ్‌రాజ్ మాదిగ, మట్టెడ కోర్నె ల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి కడియం నివాళి

నవతెలంగాణ-ఎన్టీవోస్ కాలనీ

కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గ్రేటర్ వరంగల్ 47వ డివిజన్ భవాని నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు బైరి శ్రీనివాస్ మరణించడంతో ఆయన పార్థివ దేహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నాయకులు సందెల విజయ్‌కు మార్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుం బ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వారి వెంట ఎల్లయ్య, ఏకాంబరం, మాచర్ల శేఖర్, మల్లయ్య వక్కల వెంకటయ్య ,చిర్ర గోవర్ధన్, సతీష్, వక్కల కుమార్, శంకర్, ప్రకాష్, మేక రాజు, రమేష్, రాజేష్ యూత్ సభ్యులు సుమన్,శివరాం,హేమంత్, శ్రీకాంత్, కరీం, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఆడపిల్లలను రక్షించుకోవడం మన అందరి బాధ్యత



నవతెలంగాణ-దామెర

తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్లల లింగనిష్పత్తి తక్కువగా ఉందని ఆడపిల్లల సంరక్షణ కోసం అందరూ బాధ్యత తీసుకోవాలని సర్వోదయ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ అన్నారు. లింగాధారిత హింసనివారణ మహిళారక్షణ చట్టాలపై శిక్షణ కార్యక్రమం శనివారం మండలంలోని పసరుగొండలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలోదామోదర్ మాట్లాడుతూ ప్రస్తుతం ఆడపిల్లల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న భేటీ బచావో బేటి పడావో కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకొని పుట్టబోయేది ఆడపిల్లలైతే అబార్షన్లు చేయిస్తున్నారని ఇది చట్టరీత్యా నేరమని తెలిపారు. మండల సమైక్య ఉపాధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ ప్రతి మహిళ రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాని, సంస్థ అందిస్తున్న వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఏలు షమీం, మరియా, అంగన్వాడీటీచర్, బాబురావు, ఇస్మాయిల్, రవీందర్ పాల్గొన్నారు.

స్వతంత్ర భారతంలో అభివృద్ధికి నోచుకుని దళితులు

- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్



నవతెలంగాణ-సుబేదారి

77 ఏళ్ల స్వతంత్ర భారతంలో దళితులు అభివృద్ధికి నోచుకోలేదని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ అన్నారు. శనివారం కెవిపిఎస్ 26వ వార్షికోత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మహాత్మజ్యోతిరావు పూలేనగర్ హన్మకొండలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన వార్షికోత్సవ సభ నిర్వహించారు.సౌత్ మండల కార్యదర్శి దూడపాక రాజేందర్ జెండా ఆవిష్కరించి ప్రారంభించగా అనంతరం జరిగిన సభలో సంపత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సభలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఈ సభను నిర్వహించడం జరుగుతుందన్నారు. 1998 అక్టోబర్ 2న ఆవిర్భవించిన కేవీపీఎస్ ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన లక్ష్యాలుగా దళితుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు.

దళితులను, వెనుకబడిన వర్గాల వారి ని భూమికిదూరంగా,చదువుకోనీయకుండా, ఆభరణాలు ధరించకుండా, దేవాల యాల్లోకి ప్రవేశించ కుండా, హోటల్లో రెండు గ్లాసుల పద్ధతి అవలంబిస్తూ వస్తున్న ఈ సమాజంలో మార్పు కోసం ఏర్పడిందే కేవీపీఎస్ అని అన్నారు. ఒక మనిషిని సాటి మనిషి చూపిస్తున్న వివక్షతలకు వ్యతిరేకంగా కేవీపీఎస్ పోరాడి, ఆ వివక్షత రూపాలను వెలికి తీయాలని ఉద్దేశంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ధర్నాలు, రాస్తారోకోలు, పికెటింగులు, నిరాహార దీక్షలుచేసి చివరకు ప్రభుత్వంచే జస్టిస్ పున్నయ కమిషన్ వేయించామన్నారు.

ఈ రాష్ట్రంలో దళితులపైన 129 రకాల వివక్షతలు జరుగుతున్నాయని, అన్ని రకాల వివక్ష తలను అంతమొందించాలని ఈ కమీషన్ ప్రభుత్వానికి సిఫారసు చేసిందన్నారు. జస్టిస్ పున్న య్య కమిషన్ సిఫారసులను బహిర్గతం చేయాలని, వాటిని వెంటనే అమలు చేయాలని కేవీపీఎస్ పోరాడి సాధించింది. జీవోనెంబర్ 12కులాంతర వివాహితులకు రూ. 2.5 లక్షల ప్రోత్సాహకాలు, జీవో నెంబర్ 32 దళితులకు రెండు ఎకరాల స్మశాన వాటిక స్థలం, ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు, జీవో నెంబర్ 342, 101 యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి జీవోలను కెవిపిఎస్ పోరాడి సాధించింది. ఈ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కులదురంకారంపై అనేక విధాలుగా పోరాడి, దోషులను గుర్తించి శిక్షలుపడేలా చేసిందన్నారు.

దళిత మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలను ఖండిస్తూ దోషులకు శిక్షలు పడేలా ప్రభుత్వంతో పోరాడుతుంది. ప్రస్తుత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన మనువాద ఎజెండాను అమలు చేయడం కోసం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై అనేక విధాలుగా దాడులు చేస్తుంది. సనాతన ధర్మం ముసులో మళ్లీ దళితులను అంటరాని వారిగా ఊరికి దూరంగా విసిరివేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని అన్నారు.

లౌకికవాద పార్టీ అని చెప్పుకునే తెలంగాణలోని కాంగ్రెస్ సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం కూడా మతోన్మాద విధానాలను సమర్థిస్తూ, దళితులపై జరుగుతున్న దాడులను, వివక్షతలను చూసి చూడనట్లు ఉదాసీనంగా వ్యవహరిస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని రద్దుచేసి, దానిస్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని రాజ్యాంగంగా ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, కొన్ని ప్రతిపక్ష పార్టీలు దానికి వత్తాసు పలుకుతున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఈ ప్రజావ్యతిరేక, దళిత వ్యతిరేక విధానాలపై పోరాడుతూ, దళితుల హక్కుల రక్షణ కోసం, రాజ్యాంగ పరిరక్షణ కోసం కేవీపీఎస్ రాబోవుకాలంలో సమరశీల పోరాటాలు నిర్వహించాలన్నారు. అందుకు హనుమకొండ జిల్లాలోని దళితులు మేధావులు అందరూ పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డంఅశోక్, జిల్లా నాయకులు చెరుపల్లి కుమార్,శీలం శ్రీను, జన్ను బాబు, కిరణ్, దాసరి నరేష్, రేనుకుంట్ల చందర్, భారతి, స్రవంతి, కోమల, సంపత్, సారయ్య, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామర ఉపేందర్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ధర్మటీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం హన్మకొండ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హన్మకొండ జిల్లా కన్వీనర్ జంగం సంజీవ్ కుమార్ ఆధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దామెర ఉపేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ తెలంగాణ విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకై ఉపాధ్యాయుల సమస్త సమస్యల సత్వర పరిష్కారానికై ధర్మ టీచర్స్ యూనియన్ ఏర్పడిందని ముఖ్యంగా బుద్ధ, పూలే, అంబేద్కర్ విద్యా విలువల పునాదిగా విద్యని ప్రజాస్వామీ కరించాలని ధర్మ టీచర్స్ యుద్ధం ప్రకటించిందని అన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులరక్షణ కొరకు ఉపాధ్యాయుల సర్వీస్ మేటర్‌కు సంబంధించిన జనరల్ హక్కుల సాధన కొరకు అంతిమంగా అసమానతలు లేని సమానత్వంతో కూడిన గౌరవప్రదమైన జీవితాల కొరకు ధర్మ టీచర్స్ యూనియన్ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ టీచర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సిద్దెంకి బాబు, దాసారపు శ్యాంసుందర్, బొక్క కిషన్, బొడ్డుబాబు, బూడిద మధు, కంజెర్ల శ్రీనివాస్, దరిగి కుమార్, పన్నీరు శ్రీనివాస్, ఐత జయకృష్ణ, గజ్జి భాస్కర్, పోగుల గమానియల్‌లు పాల్గొన్నారు.

ఎన్పీడీసీఎల్‌లో వెంకటస్వామి జయంతి వేడుకలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మాజీ ఎంపీ జి.వెంకటస్వామి 95వ జయంతిని హనుమకొండ నక్కలగుట్టలోని ఎన్‌పీడీసీఎల్ విద్యుత్‌భవన్‌లో శనివారం నిర్వహించారు. ముందుగా ఇంఛార్జ్ డైరెక్టర్ బి. అశోక్‌కుమార్, ఇంచార్జి డైరెక్టర్లు వి. తిరుపతిరెడ్డి, టి.మధుసూదన్, సీవివో బి.జనార్ధన్, సీజీఎంలు జి.వెంకటస్వామి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిజిఎంలు కె రాజుచౌహాన్, రవీంద్రనాథ్, బికంసింగ్, జిఎంలు దేవేం దర్, మాధవరావు, వేణుబాబు, నాగప్రసాద్, వెంకటకృష్ణ, శేషారావు, సత్యనారా యణ మల్లికార్జున్ కంపెనీ సెక్రటరీ కె.వెంకటేశం, ఇంజనీర్స్, అకౌంట్స్, పిజీ ఉ ద్యోగులు, ఆర్టిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మకు ముమ్మర ఏర్పాట్లు



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని తాళ్ల కుంట చెరువు ప్రాంగణంలోని మైదానంలో నిర్వహించే సద్దుల బతుకమ్మ పర్వదినానికి పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్ అధికారుల ఆదేశాల మేరకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం చెరువు శిఖరంలో మొలచిన కట్టయి మొక్కలను జెసిబి తో తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్లపొదలను తొలగించారు. ప్రాంగణంలో పెరిగిన గడ్డి పై మల్టీపర్పస్ సిబ్బందితో గడ్డి మందు పిచికారి చేయించారు.

మహిళలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైమాస్ లైట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

కళాకారులకు డప్పుల పంపిణీ



నవతెలంగాణ-ఎల్కతుర్తి

అమరుడు కామ్రేడ్ భాష బోయిన వీరప్ప మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, కళాకా రులకు డప్పులు అందించడం జరిగింది. సూరారం గ్రామం దళిత కళాకారులకు అమరుడు భాషబోయిన వీరప్ప మెమోరియల్ ట్రస్టు అధ్యక్షుడు భాషబోయిన అశోక్ సూరారం ఎస్సీకాలనీ కొత్తవాడలో చర్చివద్ద దళిత కళాకారులకు డప్పులను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లాప్రధాన కార్యదర్శి భాషాబోయిన సంతోష్ హాజరై మాట్లాడారు.ఈ కార్యక్రమంలో కుక్కల కుమార్, సల్పాల కిరణ్, లెంకలపల్లి సురేష్, భాషబోయిన తిరుపతి, భాష బోయిన శ్రీనివాస్, లతోపాటు కళాకారులు మలుగురి జేమ్స్, మారుపాక సంపత్, ఇసంపెల్లి సందీప్ , మొలుగూరి రమేష్, భాస్కర్ పాల్గొన్నారు.

రెవెన్యూ వ్యవస్థను పటిష్టపరచాలి



నవతెలంగాణ-సుబేదారి

తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థ ను పటిష్ట పరచాలని తెలంగాణ రెవె న్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొండమల్ల రవి అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థపటిష్ట పడాలంటే ప్రస్తుత పరిస్థితులకనుగుణంగా గత ప్రభుత్వాలు అనుసరించిన విధంగా ప్రస్తుత ప్రభుత్వం కూడా నిర్ణయాలు తీసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెంగ నాయకులు పట్టల విజయ్‌బాబు, భుక్యా నర్సింహనాయక్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మరుపట్ల మల్లయ్య, కార్యదర్శి మేకల రమేష్, కోశాధికారి పులుసారి దామోదర్, దండు ఉపేందర్, మత్తపెళ్లి వెంకటేశ్వర్లు,యాదయ్య, ఖదీర్ ఖాన్, బుక్యాకాస్సు, మార్త కృష్ణస్వామి, హుస నరేందర్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి : కలెక్టర్ డాక్టర్ సత్యశారద





నవతెలంగాణ-వరంగల్

డీఎస్సీ ఫలితాల అనంతరం 1:3 నిష్పత్తిలో ఈ నెల 1నుండి 5వ తేదీ వరకు నిర్వహించిన అభ్యర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తెలిపారు. వరంగల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక డైట్ కళాశాలలో జరిగిన ఒరిజినల్ సర్టి ఫికెట్ల వెరిఫికేషన్ తీరును కలెక్టర్ శనివారం పరిశీలించి అభ్యర్థులతో నేరుగా మాట్లాడారు. ఇందులో భాగంగా చివరి రోజు వరకు మొత్తం 720 అభ్యర్థులకుగాను 640 అభ్యర్థులు హాజరు కాగా, వారి సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేసి, వెరిఫికేషన్ పూర్తయిన అభ్యర్థుల ఫామ్స్ వెంటనే ఆన్లైన్ లో సబ్మిట్ చేయడం జరిగిందని తెలిపారు.

కేంద్ర మాజీ మంత్రి వెంకటస్వామి జయంతి



నవతెలంగాణ-సుబేదారి

కేంద్ర మాజీమంత్రి జి.వెంకటస్వామి జయంతిని హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించారు. వెంకటస్వామి చిత్రపటానికి జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ జి.వెంకటస్వామి పేదల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నా రు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ వైవి.గణేష్, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులుగా మోహన్



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులుగా మారపెల్లి మోహన్‌ను ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి ప్రకటించారు. శనివారం గోవిందపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసి శ్రావణ్ కుమార్, యూత్ అధ్యక్షులు మోహన్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతిని మర్యాదపూర్వకంగా కలవగావారు అభినందించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ జెండా ఎగురవేయడానికి సైనికుల్లా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచులు అరికెళ్ళ ప్రసాద్, సంజీవరావు, శ్రీనివాస్, మాజీఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్, నాయకులు రాజేందర్, సంజీవరావు, కరణ్ బాబు పాల్గొన్నారు.

కేయూ పూర్వవిద్యార్థి వందనకు డాక్టరేట్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం బిజినెస్ మేనేజ్‌మెంట్ పరిశోధకురాలు కందుకూరి వందనకు విశ్వవిద్యాలయ పరీక్షల విభాగం నియంత్రణ అధికారి ఆచార్య జీ.ఉపేందర్‌రెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ కె.వందన 'ఈ స్టడీ ఆఫ్ వర్క్ లైఫ్ బ్యాలెన్స్ విత్‌స్పెషల్ రిఫరెన్స్ టు మెడికల్ ప్రాక్టీషనర్స్ ఆఫ్ వరంగల్ డిస్ట్రిక్ట్' అనే అంశంపై రిజిస్ట్రార్, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్యులు ప్రొఫెసర్ అల్వాల రవి పర్యవేక్షణలో పూర్తిచేశారు. హనుమకొండలోని సురేంద్రపురికాలనీకి చెందిన డాక్టర్ కె.వందన కాకతీయ యూనివర్సిటీ పీజీ కళాశాల నుండి ఎంబీఏ పూర్తి చేశారు. డాక్టర్ కొమురయ్య చేసిన కృషిఎంతో ఉందని ఆయన భూపాలపల్లి జిల్లాలో డిప్యూటీ డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్‌గా ఎంతో కాలం నుండి ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారు. గృహిణిగాఉన్నటువంటి నాకు ఎంతో మోటివేషన్ చేసి అత్యున్నతమైన డాక్టరేట్ డిగ్రీ సంపాదించడానికి నా భర్త అయి నటువంటి డాక్టర్ కొమురయ్య చేసిన కృషి ఎంతో ఉందన్నారు.

శాఖాంబరి అవతారంలో దుర్గామాత



నవతెలంగాణ-పరకాల

దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శనివారం మూడవరోజు అయిన అమ్మవారు శాఖంబరి అవతారంలో భక్తులకు దర్శనమివ్వగా ఆలయ పూజారి ఈ సందర్భంగా భక్తులకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం పట్టణంలోని భూపాలపల్లి రోడ్డు ప్రధానదారిలో ఉన్న కనకదుర్గమ్మ పోచమ్మఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహోన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా సీఐ క్రాంతికుమార్, మున్సిపల్ కమి షనర్ నరసింహులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, మేఘనాథ్, రంజిత్, నిఖిల్, వీరేష్, శివప్రసాద్ పాల్గొన్నారు.

నాగార్జున స్కూలులో బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలోని నాగార్జున స్కూల్లో శ నివారం బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించారు. తీరొక్క పూలతో బ తుకమ్మలను పేర్చి, కోలాటాలతో బతుకమ్మ ఆటలు ఆడి,పాటలు పా డారు. బతుకమ్మ పాటల పోటీలు నిర్వహించగా, ప్రథమ బహుమతి సిహెచ్. సిరి, ద్వితీయ బహుమతి పల్లెబోయిన ఆశ్రిత, తతీయ బహుమతి పరుపాటి తన్మయ గెలుచుకోగా, కరస్పాండెంట్ గుర్రం అశోక్, ప్రిన్సిపాల్ దినేష్ బహు మతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రజని, శైలజ, మానస, నాలి, కోమల, వనజ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఆత్మకూరు : శనివారం ఆత్మకూరు ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిగాయి. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు, ఇందిరా క్రాంతిపథం, అంగన్వాడి మహిళ ఉద్యోగులు ,సిబ్బంది తీరొక్క పూలతో అందంగా బతుకమ్మను పేర్చి మహిళా ఉద్యోగులంతా ఒక చోట చేరి బతుకమ్మ పాటలు పాడుతూ ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బతుకమ్మను గంగమ్మ ఒడికి సాగనంపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం లలితాదేవి, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాలువలో పడి వృద్ధుడు మృతి



నవతెలంగాణ-ఎల్కతుర్తి

మండలం సూరారం గ్రామానికి చెందిన మైస ఐలయ్య (67) ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని పెద్దమోరీ కిందపడి మృతి చెందాడు. సూరారం నుండి ఎల్కతుర్తికి పింఛన్ డబ్బుల కోసంవస్తూ ఎండతాళలేక మోరీ మీద కూర్చుని ప్రమాదవశాత్తు జారి పడినట్లు స్థానికులు పేర్కొన్నారు. అతనికి భార్య వినోద, కూతురు రేణుక ఉన్నారు. ఎస్సై రాజకుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పంప్ ఆపరేటర్లకు ముగిసిన శిక్షణ శిబిరం



నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశం మందిరంలో మండల పరిధిలోని 24 గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న పంపు ఆపరేటర్లకు గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న శిక్షణ శిబిరం శనివారంతో ముగిసింది. భగీరథ పథకంలో శుద్ధి చేసిన నీటిని పైపులైను లీకేజీలు కాకుండా నేరుగా ట్యాంకులకు మళ్లించి, ట్యాంక్ నుండి ప్రతి ఇంటింటికి కులాల ద్వారా సరఫరా జరగడానికి పంప్ ఆపరేటర్లు కృషిచేయాలన్నారు. కేటాయించిన సమయాలలో పంపు ఆపరేటర్లు అందుబాటులో ఉండాలని సూచించారు. శనివారం ప్లంబింగ్, పైపులైను లీకేజీ, నల్ల కలెక్షన్ గురించి శిక్షణ ఇచ్చారు. అనంతరం పంపు ఆపరేటర్లకు సర్టిఫికెట్లను ప్రధానంచేశారు. ఈకార్యక్రమంలో డిఈ మధుకుమార్, ఇంట్రా ఏఈ వెంకటేష్, గ్రిడ్ ఏఈ వహీద్, పంపు ఆపరేటర్లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జయశంకర్ భూపాలపల్లి
ఆదివారం అక్టోబర్ 06, 2024 www.navatelangana.com



విద్యుత్ ఉత్పత్తి సాధనే లక్ష్యంగా టీజీ జెన్కో ఏర్పాటు

థర్మల్ పవర్ ప్లాంట్‌లను జెన్కో ఆధ్వర్యంలోనే నెలకొల్పాలి
సింగరేణి భాగస్వామ్యాన్ని అంగీకరించేది లేదు
రాష్ట్ర పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ స్పష్టీకరణ
భోజన విరామ సమయంలో కేటీపీపీ ఎదుట నల్ల బ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ-గణపురం

రాష్ట్రంలో విద్యుత్ కొరతను నివారించేందుకు విద్యుత్ ఉత్పత్తి సాధనే లక్ష్యంగా టీజీ జెన్కో ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, నూతన థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణాలను జెన్కో ఆధ్వర్యంలోనే నిర్మించాలని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు డిమాండ్ చేస్తూ శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో కేటీపీపీ ప్రధాన గేటు ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జెన్కో యొక్క లక్ష్యం విద్యుత్ ఉత్పత్తి అని, సింగరేణి లక్ష్యం బొగ్గు ఉత్పత్తి అని అలా కాకుండా విద్యుత్ ప్లాంట్ నిర్మాణాలను చేపట్టేందుకు సింగరేణికి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించడంతో విద్యుత్ జేఏసీ ఆధ్వర్యంలో పలుసార్లు వివిధ మార్గాల ద్వారా చేసిన ఒత్తిడి మేరకు సింగరేణి, జెన్కో సంయుక్తంగా నిర్మించాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకొని జాయింట్ వెంచర్ గా నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థ అయినప్పటికీ స్వతహాగా వారి స్థలాలలో విద్యుత్ ప్లాంట్ లు నిర్మించుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. రామగుండంలోని 550 ఎకరాల భూమి జెన్కో కు సంబంధించినదని సింగరేణికి వాటా ఇవ్వడాన్ని తాము అంగీకరించేది లేదని వారు తెలిపారు.సామాజిక బాధ్యతగా అత్యధిక వ్యయం అయినప్పటికీ నల్గొండ జిల్లాలో విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేపడుతున్నామని, సొంత స్థలం కలిగిన రామగుండంలో ప్లాంట్ నిర్మాణం చేపట్టేందుకు సమీపంలోనే ప్లాంట్ నిర్మాణానికి, నిర్వహణకు అవసరమైన నీరు సమీపంలో ఉన్న శ్రీపాద సాగర్ నుండి 1.79 టీఎంసీ లు తీసుకునేందుకు ప్రభుత్వ అనుమతి ఉందన్నారు. జెన్కో సీనియర్ ఇంజనీర్లను కలిగిన మ్యాన్ పవర్ కలిగి ఉందని అదే కాకుండా వార్షిక నివేదికల ఆధారంగా రూ.550 కోట్ల లాభాలతో వివిధ సంస్థలు లోన్ లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు.నూతన నిర్మాణాలకు అవసరమైన పెట్టుబడులలో జెన్కో 30 శాతం ఈక్విటీ అందిస్తే మిగతా 70 శాతాన్ని వివిధ కార్పొరేషన్లు లోను ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయని, గతంలో కూడా అలానే విద్యుత్ ప్లాంట్ల నిర్మాణాలు చేపట్టడం జరిగిందని వారు వివరించారు. మొత్తం నిర్మాణాలను పూర్తి చేసేందుకు జెన్కో మాన్ పవర్ కలిగి ఉందని అలాంటప్పుడు సింగరేణి భాగస్వామ్యాన్ని ఎలా అంగీకరిస్తామని వారు ప్రశ్నించారు. సరిపోయేంత భూమి, బొగ్గు నిలువలు, మ్యాన్ పవర్ కలిగి ఉన్న దష్ట్యా రామగుండం పవర్ ప్లాంట్ తక్కువ ఖర్చుతో పూర్తవుతుందని తద్వారా బ్యాలెన్స్ షీట్స్ సరిచేసుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని వారు తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జెన్కో కు సంబంధించిన సొంత స్థలాలలో జన్కో యాజమాన్యమే ప్లాంటు నిర్మాణాలను చేపట్టేందుకు సహకరించాలని వారన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలైనా ,ప్రైవేట్ సంస్థలైనా జెన్కో తో భాగస్వామ్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదని వారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని జెన్కో ఆధ్వర్యంలోనే విద్యుత్ ప్లాంట్ నిర్మాణాలను పూర్తిచేసేందుకు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.

నూతన మండల కమిటీ ఎన్నిక

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గా చింతల రజనీకాంత్ ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాల:



చిట్యాల మండలంలోని శాంతి నగర్ లో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) మూడవ మండల మహాసభలు జరిగాయి. ఈమ హాసభలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో మండల సీపీఐ(ఎం) నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల కార్యదర్శిగా చింతల రజనీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్‌గా భూక్య నవీన్, మండల కమిటీ సభ్యులు కల్పన రాజమణి, శిరీష, పైడి వినోద్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యదర్శి రజనీకాంత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల కార్యదర్శిగా ఎన్నుకున్న జిల్లా కమిటీకి మండల కమిటీ సభ్యులకు కతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఇచ్చిన బాధ్యతలను నెరవేస్తానన్నారు. పేదల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానన్నారు. ఈసమావేశంలో రామచంద్రు కుమారస్వామి, సమ్మన్న, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుక మొరం ఎర్రమట్టిదందాపై ఎమ్మెల్యే పేరు వాడుకోవద్దు..

కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య

నవతెలంగాణ-చిట్యాల:



అక్రమంగా ఎర్రమట్టి ఇసుక తరలిస్తున్న అక్రమార్కులు ఎమ్మెల్యే పేరు వాడుకోవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కొంతమంది నాయకులు అక్రమార్జనకు అలవాటు పడి మండల వ్యాప్తంగా ఉన్న ఇసుక, మొరం అక్రమంగా విక్రయిస్తూ అధికారులను బెదిరిస్తూ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పేరు వాడుకుంటున్నారన్నారు. ఇలాంటి వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని అనుమతులుంటేనే ఇసుక మొరం నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. మండలంలో ఇసుక మట్టిమాఫియా ముఠాగా కొందరు నాయకులు, వ్యక్తులు అధికారులను, ప్రజలను తప్పుదోవ పట్టించడానికి ఎమ్మెల్యే పేరును వాడుకుంటూ ఆయనకు చెడ్డ పేరు తీసుకు వస్తున్నారని మండిపడ్డారు. అలాంటి వారిపై చర్యలు తీసుకొని ప్రకతి వనరులను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులపై, ప్రజలపై ఉందన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు వాగుల సమీపంలోని గ్రామాల ప్రజలు ఇల్లు కట్టుకునేందుకు మాత్రమే పర్మిషన్ ఇవ్వాలని అధికారులను కోరారని చెప్పారు. కాని ఎమ్మెల్యేకు చెడ్డపేరు తేవాలనే సంకల్పంతో ప్రతిపక్ష అధికారపక్ష నాయకులు కొందరు వ్యక్తులతో ఇసుక మట్టిమాఫియా ముఠాను ఏర్పాటు చేయించి..రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా ఇసుకను అక్రమంగా బయటకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ఈతతంగాన్నంతా ప్రజలు గమనించాలని, ఇసుక అక్రమ మట్టి రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకునేందుకు అధికారులకు ప్రజలు సహకరించాలన్నారు. ఇప్పటికైనా ఇసుక మట్టిమాఫియా ముఠాపై కన్నేసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేరు చెబుతున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే కు చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరించే ఎవరినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు.

ప్రజల గుమ్మం వద్దకే న్యాయసేవ

జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి.నారాయణ బాబు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పారా లీగల్ వాలంటరీలు పరిమితులకు లోబడి ప్రజల గుమ్మం వద్దకు న్యాయ సేవను తీసుకువెళ్లాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి.నారాయణ బాబు అన్నారు. శనివారం న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి నారాయణ బాబు మాట్లాడుతూ... గ్రామ స్థాయిలో ప్రజలకు న్యాయ సేవను అందించాలనే ఉద్దేశంతో పారా లీగల్ వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని. క్షేత్ర స్థాయిలో ప్రజలకు ఉచిత, సమాన, సత్వర న్యాయం అందించడంలో వాలంటీర్ల పాత్ర ముఖ్యమైనదని, ఎ విషయాన్నయినా న్యాయసేవాధికార సంస్థ దష్టికి తీసుకురావాలని పార వాలంటీర్లకు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.జయరాం రెడ్డి, వివిధ మండలాల నుండి పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సద్దుల బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-గణపురం



రాష్ట్రంలో మహిళలు పూలతో జరుపుకునే అతిపెద్ద పండుగ సద్దుల బతుకమ్మను విజయవంతం చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు ముమ్మరం చేశారు. శనివారం మండల కేంద్రంలోని వారాంతపు సంత జరుగు ప్రదేశం నుండి కోటకాలువ వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి రోడ్లను చదును చేశారు. విద్యుత్ అలంకరణ, మౌళిక వసతుల ఏర్పాట్లకు అవసరమైన చర్యలను ముమ్మరంగా చేస్తున్నారు. సద్దుల బతుకమ్మ రోజు మహిళలు భారీగా హాజరయ్యే అవకాశం ఉన్న దృష్ట్యాఎలాంటి లోటుపాట్లు లేకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. అదేవిధంగా మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్ల పనులను ముమ్మరం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఐబి డి.బసవ ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఉమ్మల విజేందర్, గ్రామపంచాయతీ సిబ్బంది విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వస్తోంది ద(సారా)..!

పల్లెల్లో జోరుగా గుడుంబా తయారీ
మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ

నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలో తాగునీరు, పాల ప్యాకేట్స్ దొరకని పల్లెలు ఉన్నాయంటే నమ్మండి. కానీ నాటు సారాయి దొరకని పల్లెలు లేవంటే ఆశ్చర్యానికి గురి కావాల్సిందే. మండలంలో పెద్దతూండ్ల, దుబ్బపేట, అడ్వాలపల్లి, శాత్రజ్ పల్లి, పాత రుద్రారం, చీపురుపల్లి, పీవీనగర్, తాడిచెర్ల, రావులపల్లి, నాచారం, ఆన్ సాన్ పల్లి, ఎడ్లపల్లి గ్రామాల్లోని వాగులు, వంకలు,గుట్టలు, అటవీ ప్రాంతాలు, పొలాలు, చేలల్లో గుడుంబా నిర్వాహకులు గుట్టుచప్పుడు కాకుండా రాత్రివేళల్లో గుడుంబా తయారీ చేసుకొని విచ్చలవిడిగా పల్లెలకు తరలిస్తూ సొమ్ముచేసుకుంటున్నారు.తెల్లవారుజామున పాలు ప్యాకేట్స్ విక్రయించే చిరు వ్యాపారులు కాస్త ఆలస్యంగా రావచ్చు, కాని నాటుసారాయి విక్రయించే అక్రమ వ్యాపారులు మాత్రం వేకువజామునే గుడుంబా ప్యాకేట్స్ ద్విచక్రవాహనాలపై ఇంటింటా చేరవేయడం పరిపాటిగా మారింది.



నామమాత్రంగా దాడులు..?

గుడుంబా తయారిని అరికట్టడానికి సంబంధించిన ఎక్సైజ్ శాఖ నామమాత్రంగా దాడులు చేయడంతో గుడుంబా అరికట్టలేకపోతున్నారు. అధికారులు దాడులు చేసేముందు విక్రయదారులు సమాచారం ఇవ్వడంతో వారు జాగ్రత్తలు తీసుకొంటున్నట్లుగా విక్రయదారులే బహిరంగంగా చేర్పడం గమనార్హం. .నిర్వాహకులు అబ్కారీ అధికారులకు నెలనెలా మామూళ్ల సమర్పించడంతో మండలంలో గుడుంబా విచ్చలవిడిగా నడుస్తోందనే అపవాదు ఉంది.

దసరా వస్తోంది..

మరో వారం రోజుల్లో దసరా పండుగ ఉన్న నేపథ్యంలో నాటుసారాను భారీగా పట్టణాలకు తరలించడానికి గుడుంబా తయారీ దారులు ఇప్పటికే అడ్వాన్స్ గా వేలాది లీటర్లలో నల్లబెల్లం, పటిక పానకం పులియ వేశారు. పల్లెల్లో సాధారణ రోజుల కంటే గిరాకీ ఎక్కువగా ఉండటంతో ముందస్తుగా జోరుగా గుడుంబా తయారు చేస్తున్నారు. బెల్లం దొరకని ప్రాంతాల్లో చక్కరతో తయారు చేస్తున్నారు.

నల్లబెల్లం, పటిక దిగుమతి..

గుడుంబా తయారీకి వినియోగించే నల్లబెల్లం,పటికను కామారెడ్డి, ఛత్తీస్ గడ్ ప్రాంతాల నుంచి భారీగా దిగుమతి చేసుకొని పెద్దతూండ్ల, తాడిచెర్ల, కొయ్యూర్, రుద్రారం గ్రామాల్లో కొందరు కిరాణ వ్యాపారులు విక్రయిస్తున్నట్లుగా తెలుస్తోంది. బెల్లం దొరకని ప్రాంతాల్లో చక్కెరతో తయారు చేస్తున్నారు.దసరా నేపథ్యంలో భారీగా బెల్లం, పటిక దుకాణాల్లో రహస్యంగా ఉంచినట్లుగా తెలుస్తోంది.

ఓసీపీకి డేంజర్ జోన్‌లో ఉన్న గృహాలు భూములు సేకరించాలి



కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేసిన తాడిచెర్ల భూ నిర్వాసితులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

తాడిచెర్ల ఓసీపీకి డేంజర్ జోన్‌లో 500 మీటర్లు దూరంలో ఉన్న ఇండ్లు, భూములు సేకరించి పరిహారం, ప్యాకేజీ అందేలా చర్యలు చేపట్టాలని తాడిచెర్ల, కాపురం భూనిర్వాసితులు రావుల కల్పన మొగిలి, రామిడి గట్టయ్య, ఆర్ని సత్యనారాయణ, కోట్ రాజయ్య, బండి రాజయ్య, బొబ్బిలి రమేష్, అక్కపాక సమ్మయ్య, బూడిద మల్లేష్‌లు శనివారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా నిర్వాసితులు మాట్లాడారు. 2008 సంవత్సరంలో భూసేకరణలో జెన్కో అధికారులు ఇచ్చిన హామీలైన వేంకటేశ్వర టెంపుల్ వరకు ఇండ్ల సేకరణ, 2300 నిర్వాసితులకు జెన్కో కంపెనీలో ఉద్యోగాలు, ఓసీపీలో గుంట భూమి కోల్పోయిన ఉపాధి కల్పిస్తామని తదితర హామీలు అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా జెన్కో అధికారులు డేంజర్ జోన్‌లో నివాస గహాలను సేకరించడం కోసం తొందరగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఇందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ తాను ప్రభుత్వం, జెన్కో అధికారులతో మాట్లాడి న్యాయం జరిగేలా కషి చేస్తామని భరోసా ఇచ్చినట్లుగా వివరించారు. ఓసిపి బాంబుల దెబ్బలతో ఇండ్లు, ఇంటి గోడలు కూలుతున్నట్లుగా నిర్వాసితులు వాపోయారు. ఈకార్యక్రమంలో నిర్వాసితులు సాంబయ్య, బాపు, రావుల మొగిలిలు పాల్గొన్నారు.



అలుగు జంతువును రవాణా చేస్తున్న ముఠా గుట్టు రట్టు

ఐదుగురు నిందితులు అరెస్ట్
పరారీలో మరో ముగ్గురు

నవతెలంగాణ మల్హర్ రావు/,కాటారం.

అటవీ నుంచి అక్రమంగా అలుగు జంతువును రవాణా చేస్తున్న ముఠాను ఫారెస్ట్ అధికారులు గుట్టు రట్టు చేసి శనివారం నిందితులను అరెస్ట్ చేసిన సంఘటన కాటారం మండల కేంద్రంలో సంచలనంగా మారింది. అధికారుల పూర్తి కథనం ప్రకారం కాటారం, మహా ముత్తారం మండలాల్లోని గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు, ఎరువుల దుకాణదారులు ఈ ముఠాలో నిందితులుగా ఉన్నారు. భూపాలపల్లి అటవీ శాఖ జిల్లా అధికారి వసంతం తెలిపిన వివరాల ప్రకారం హనుమకొండ జిల్లా అధికారులు ఈముఠాను పట్టుకున్నారు. సంఘటన ఈ ప్రాంతంలో జరగడంతో భూపాలపల్లి జిల్లా అటవీ శాఖకు అప్పగించారు.

ఆన్‌లైన్‌లో పెట్టడంతోనే..

భూపాలపల్లి జిల్లాలో అలుగు జంతువు విక్రయానికి సంబంధించి కొందరు ఆన్‌లైన్‌లో పెట్టడంతో చెన్నై లోని వైల్డ్ లైన్ కంట్రోలర్ బ్యూరో గుర్తించి వెంటనే ప్రాంతీయ ఉప సంచాలకుడు డాక్టర్ కపా శంకర్, హన్మకొండ అటవీశాఖ వైల్డ్ లైఫ్ క్రైన్ కంట్రోల్ అధికారులను అప్రమత్తం చేశారు. ఎఫ్ఆర్‌ఓ భిక్షపతి, డిఆర్‌ఓ మోహన్ రతన్ లాల్ బలరామకష్ణలు కొనుగోలు దారులుగా వ్యూహం పన్ని స్మగ్లర్లను పట్టుకున్నారు.అడవి జంతువు ముడుచుకొని ఉన్నప్పుడు బుల్లెట్ దిగిన మరణించిందని సమాచారం. దాని ధర ఆన్‌లైన్‌మార్కెట్ లో ఎక్కువగా డిమాండ్ ఉండడంతో స్మగ్లర్లు దీనిపై దష్టి కేంద్రీకరించారు.

నిందితులు అరెస్ట్..

అడవి జంతువు అక్రమ రవాణా కేసులో మొత్తం ఎనిమిది మంది నిందితులుగా తేలారు. వీరిలో ముగ్గురిని శుక్రవారం రాత్రి అటవీ శాఖ అధికారులు అరెస్ట్ చేయగా మరో ఇద్దరిని శనివారం అరెస్ట్ చేశారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నట్లుగా తెలిపారు.కాటారం మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన తాటి రాజ్ కుమార్, తాళ్ళపల్లి శంకర్, ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన ఆజాద్ ఖాన్, గారెపల్లి గ్రామానికి చెందిన ఉరగొండ దేవన్న, మహముత్తారం మండలంలోని ములుగుపెల్లికి గ్రామానికి చెందిన ఎరువుల దుకాణ వ్యాపారి గట్టు సమ్మయ్య, పెద్ద లక్ష్మయ్య, యమాన్‌పల్లి గ్రామానికి చెందిన ఎరువుల వ్యాపారి ఎండీ.నజీర్, భూపాలపల్లి పట్టణానికి చెందిన నరివేద్ది వెంకట నారాయణ తదితర ఐదుగురు నిందితులను అరెస్ట్ చేయగా తాళ్లపల్లి శంకర్, పెద్ద లక్ష్మయ్య, ఉరగొండ దేవన్నలు పరారీలో ఉన్నట్లుగా అధికారులు తెలిపారు.

ఇసుక లారీలతో నష్టపోతున్నామని రైతుల ధర్నా

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లిజిల్లా మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట ఇసుక రీచ్ నుండి ప్రతిరోజు తరచుగా వస్తున్న లారీలతో అంబట్‌పల్లి గ్రామ శివారులో ఉన్న పొలాలు, చేనులతో పాటు ప్రజలు నివసిస్తున్న ఆవా సాలలో భాగంగా దుమ్ము ధూళితో పేరుకపోయి పంట పొలాలు నష్టపోతున్నాయని, రైతులు, ప్రజలు ఇబ్బందులతో గురవుతూ పంట పొలాల్లో వేసిన మందులు పనిచేయకపోగా పంట పొలాలు నాశనమవుతున్నాయని గ్రామ రైతులు, ప్రజలు అంటున్నారు. మాకు ఈ క్వారీలు వద్దు ఇన్ని రోజులు సుఖంగా బతుకుతున్న మమ్మల్ని ఆగం చేస్తున్నారు.ఈ క్వారీలు వచ్చిన తర్వాత చిన్న పిల్లలు అనారోగ్యానికి గురై రోజు ఆసుపత్రి పాలవుతున్నారు. అలాగే పంట పొలాలు కూడా దెబ్బతింటున్నాయి. మమ్మల్ని ఆదుకునే నాధుడే లేడా అని రైతులు అంబటిపల్లి ప్రధాన రహదారిలో ఇసుక లారీలను ఆపి ధర్నా నిర్వహించారు. మామూలుగా మా బతుకులు మేము బతుకుతుంటే ఇసుక క్వారీ లారీల వలన అనేక ఇబ్బందులతో పాటు గురవుతున్నామని, రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని పెద్దంపేట సబ్‌స్టేషన్ పరిధిలోని అంబట్‌పల్లి, పెద్దంపేట గ్రామ విద్యుత్ వినియోగదారులకు నేడు (ఆదివారం) 33/కేవీ లైను మరమ్మత్తుల దష్ట్యా ఉదయం 8 గంటల నుండి 11:30. గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని మహాదేవ్‌పూర్ విద్యుత్తు ఏఈ. శ్రీకాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

మతోన్మాద బీజేపీ విధానాలను తిప్పి కొట్టాలి

సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు.

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

బీజేపీ మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని, దేశాభివద్ధికి ప్రజా ప్రయోజనాలకు తీరని నష్టం చేస్తుందని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. శనివారం జిల్లా భూపాలపల్లి మండల కేంద్రంలోనీ శ్రామిక భవనంలో సీపీఐ(ఎం) పార్టీ భూపాలపల్లి మండల 4వ మహాసభలు నిర్వహించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వెలిశెట్టి రాజయ్య జెండా ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బందు సాయిలు హాజరై మాట్లాడుతూ బీజేపీ మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూ ప్రజా ప్రయోజనాలకు, దేశాభివద్ధికి తీరని నష్టం చేస్తుందని, బీజేపీ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటినుండి దళితులు, ఆదివాసులు, కార్మికులు పేద ప్రజలపై అమానుషమైన దాడులు, దౌర్జన్యాలు కొనసాగిస్తూ హింసను ప్రజలలో ప్రేరేపిస్తుందని, బీజేపీ విధానాలను తిప్పికొట్టాలని ప్రతినిధులకు సూచించారు. బీజేపీ గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని, యూపీఏ 2 గవర్నమెంట్ లో సీపీఐ(ఎం) పార్టీ కషితో అటవీకుల చట్టం తీసుకువచ్చి అనేక కుటుంబాలకు పట్టాలు రావడానికి కారణమైందని, ఉపాధి హామీ చట్టం ద్వారా పల్లె నుంచి పట్టణానికి వలసలు వెళతుండగా పనిగ్యారంటీ చట్టాన్ని తీసుకొచ్చి ఎంతోమంది పేద ప్రజల ఆకలిని తీర్చిందని, అ చట్టాన్ని బడ్జెట్‌లో కోతలు విధిస్తూ బీజేపీ పేద ప్రజల కడుపు కొడుతుందని మండిపడ్డారు, ప్రభుత్వంలో ప్రభుత్వాధికారులలో జవాబుదారితనాన్ని పెంచడానికి, అవినీతి అక్రమాలను జరగకుండా నిరోధించడానికి సమాచార హక్కు చట్టం తీసుకువచ్చిన ఘనత సీపీఐ(ఎం)పార్టీదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలని లేనిఎడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం)పార్టీ సభ్యులు ఆకుదారు రమేష్, గడప శేఖర్, మేకల మహేందర్, శిలుముల రవికుమార్, మాదాసు గోపాల్, వి.రమ, బి.శారద, వసుంధర, గాజుల రాధా, నీలాల లక్ష్మీనారాయణ, చిలుక భిక్షపతి, శంకరమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



యువత స్వయంకృషితో ఎదగాలి: ఎమ్మెల్యే జీఎస్ఆర్



నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షులు నూనేటి రమేష్ నూతన కిరాణా షాపును ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు నాయకులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ యువత తల్లిదండ్రులపై ఆధారపడకుండా ఉద్యోగ, వ్యాపార రంగాల్లో రాణిస్తూ స్వయంకషితో ఎదగాలని, యువత వ్యసనాలకు అలవాటు పడకుండా సన్మార్గంలో నడవాలని, తమకు నచ్చిన పని చేసుకుంటూ ఆర్థికంగా ముందుకు సాగుతూ తల్లిదండ్రులకు, కుటుంబానికి భరోసాగా నిలవాలన్నారు. ప్రజలు కూడా యువతను వ్యాపారాలకు ప్రోత్సహిస్తూ చేయూతనివ్వాలన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి దసరపు సదానందం, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, చిట్యాల మార్కెట్ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు, వీవర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్, కాంగ్రెస్ నాయకులు తోట గట్టయ్య, కత్తి సంపత్, పండుగ శ్రీను, శాస్త్రాల కిరణ్, కొలుగూరి అనిల్, విగ్నేష్‌తో పాటు గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-కోల్‌బెల్ట్:



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సింగరేణి మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో శనివారం దుర్గామాత ఆలయ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొ నడం సంతోషకరమని, తన వంతు బాధ్యతగా కార్యక్రమానికి సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎం హబీబ్ హుస్సేన్, మైన్స్ రెస్క్యూ జీఎం శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఓటూ జీఎం కవీంద్ర, రెస్క్యూస్టేషన్ ఇన్‌ఛార్జ్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ ఫ్యాషన్స్ లేడీస్ అండ్ కిడ్స్ వేర్ షాపు ప్రారంభం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



శ్రీ లక్ష్మీ ఫ్యాషన్స్ లేడీస్ కిడ్స్ వేర్ షాప్‌ను జయశంకర్ భూపాలపల్లి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్ శనివారం ప్రారంభించారు. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మంజూర్ నగర్ లోని వర్షిణి గ్రాండ్ హోటల్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మి ఫ్యాషన్స్ లేడీస్ అండ్ కిడ్స్ వేర్ యజమాని మండల సంధ్య సంతోష్ ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా బల్ల మహేందర్ హాజరై శ్రీ లక్ష్మీ ఫ్యాషన్స్ లేడీస్, కిడ్స్ వేర్ షాపును ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మార్తా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ సర్వే ప్రక్రియ వేగవంతం

- అధికారులు సమన్వయంతో పని చేయాలి
- కలెక్టరేట్, ఆర్డీవో కార్యాలయంలో హెల్ప్ డెస్క్
- కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

భూముల లేఅవుట్ క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి కలెక్టర్ మున్సిపాలిటీకి సంబంధించిన ఎల్ఆర్ఎస్ సర్వే ప్రక్రియ వేగవంతం కోసం చేపట్టాల్సిన చర్యలపై సంబంధిత రెవెన్యూ, నీటిపారుదల, మునిసిపల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించుకొని, దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలన్నారు. వచ్చిన దరఖాస్తులను పరిష్కరించే ముందుఅవి ప్రైవేటు స్థలమేనా, ప్రభుత్వ స్థలమా అనేది నిర్ధారించు కోవాలన్నారు. క్షేత్రస్థాయిపరిశీలనకు వెళ్లడానికి ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందిస్తే, వారు ప్లాట్ స్థలంలో అందుబాటులో ఉంటారన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. కలెక్టరేట్ లో, ఆర్డీఓ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్‌డెస్క్‌ను ఏర్పాటు చేయాలన్నారు. జనగామ మున్సిపాలిటీకి సంబంధించి (12,552) అప్లికేషన్‌లు వచ్చాయని, ఇందులో 144 అప్లికేషన్‌లకు చెందిన సర్వే పూర్తయ్యిందని, మొత్తం ఎల్ఆర్ఎస్ ప్రక్రియ డిసెంబర్‌లోగా పూర్తికావాలని సూచించారు. ఏ సర్వేనంబర్‌కు ఎక్కువ అప్లికేషన్‌లు ఉంటాయో అక్కడికి మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ బృందం అధికారులు క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించాలన్నారు. అలాగే ఎల్ఆర్ఎస్‌కు వచ్చిన సర్వే నంబర్ లన్నీ క్రమ పద్ధతిలో ట్రాకింగ్ షీట్ ఒకటి పెట్టుకొని, ఎంత మంది దరఖాస్తుదారులు స్పందించారు, బంద సందర్శన ఎప్పుడు అయ్యింది, పేమెంట్ అయ్యిందా? లేదా? తదితర వివరాలన్నీ ఎప్పటికప్పుడు ఆ ట్రాకింగ్ షీట్ లో నమోదు చేసుకుంటేనే ప్రతి రోజూ ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పర్యవేక్షణ పక్కాగా జరిగి, ఎల్ఆర్ఎస్ పూర్తవ్వడానికి దోహదపడుతుందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో జనగామ ఆర్డీఓ కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్, నీటిపారుదల, పంచాయతీ శాఖకు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైని సన్మానించిన జర్నలిస్టులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై హమీద్‌ను శనివారం జర్నలిస్టులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రజలకు అధికారులకు వారధిగా జర్నలిస్టులు పనిచేయాలన్నారు. ఎక్కడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. సన్మానించిన వారిలో జంగిలి సాయిబాబా, చింతల మధుకృష్ణ, చింతల రాజిరెడ్డి, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మండలకేంద్రంలో కేశోజు సత్తెమ్మ ఇటీవల మరణించగా శనివారం మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారాయణ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, పేదకుటుంబానికి సాయంగా 50కేజీల బియ్యాన్ని అందించారు. ఈకార్యక్రమంలో కేశోజు చంద్రమోహన్, మారేడుపాక మోహన్ బాబు, చంద్రమౌళి, రాజు, శ్రీను, సతీష్, తిరుపతి, వినయ్, చిరంజీవి పాల్గొన్నారు.

టీపీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్‌ను కలిసిన రమేష్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



టీపీసీసీ కమిటీ నూతన అధ్యక్షులుగా ఎన్నికయిన సందర్భంగా శనివారం నియోజకవర్గ యూత్ నాయకులు, సోషల్ మీడియా కన్వీనర్ రంగు రమేష్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువా తోసత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా వార కళ్యాణం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వెంకటేశ్వరుని సన్నిధానంలో శ్రావణ మాసం పురస్కరించుకుని శనివారం వారకళ్యాణం వేదమంత్రోచరణలతో అంగరంగ వైభవంగా కన్నుల పండువగా అ ర్చకులు నిర్వహించారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యా ణం అనంతరం అన్న ప్రసాద వితరణ కంచనపల్లి వాస్తవ్యులు రాపోలు చంద్ర కళ, చంద్ర శేఖర్ బంధువులతో కలిసి జరిపారు.

ఈకార్యక్రమంలో అశోక్, అర్చకులు బి. రవీందర్ శర్మ, సౌమిత్రి శ్రీరంగాచార్యులు, క్రిష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ డ్రైవర్స్ అధ్యక్షునిగా సుమన్‌రావు

నవతెలంగాణ-పాలకుర్తి



శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి తుఫాన్ డ్రైవర్స్ అధ్యక్షునిగా మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన దుద్యాల సుమన్ రావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన తుఫాన్ డ్రైవర్స్ నూతన కమిటీ ఎన్నికల్లో గౌరవ అధ్యక్షులు పాలకుర్తి గ్రామానికి చెందిన వంగ అశోక్, ఉపాధ్యక్షుడు గా అంబటి సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి గా వీరంనేని యాకాంత రావు, సహాయ కార్యదర్శిగా బి సోమ్లా నాయక్, కోశాధికారిగా కమ్మగాని శోభన్ బాబు, సలహా దారులుగా బత్తుల సాంబరాజు, గాదె సోమిరెడ్డి, బాలగాని వెంకటేష్, పూజారి వెంకటేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

విద్యావేత్త గౌస్ మొహియుద్దీన్ మృతి

నవతెలంగాణ-జనగామ



జనగామ పట్టణ ప్రముఖులు విశ్రాంత ఉపాధ్యాయులు, చైతన్య విద్యాసంస్థల అధినేత, విద్యావేత్త, లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ చార్టర్ సభ్యుడు, పూర్వ రీజియన్ చైర్మన్ లయన్ మహమ్మద్ గౌస్ మొహియుద్దీన్ (72) మతి చెందారు. కొద్ది రోజులుగా అస్వస్థతతో ఉన్న గౌస్ భాయి శనివారం తెల్లవారుజామున హైదరబాద్ ఆసుపత్రిలో తుది శ్వాస విడిచారు. వారి పార్థివదేహం ఉదయం 9 గంటల వరకు జనగామ బాలాజీ నగర్ లోని వారి స్వగృహానికి తీసుకురాగా బంధుమిత్రులు, స్నేహితులు అంతిమంగా సందర్శించి నివాళులర్పించారు. ప్రస్తుతము ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జనగామ మేనేజింగ్ కమిటీ సభ్యునిగా కొనసాగుతున్నారు.

శ్రద్ధాంజలి ఘటించిన వారిలో లయన్స్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి, వైస్ జిల్లా గవర్నర్ లు డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య, ఎస్. సుధాకర్ రెడ్డి, పూర్వ జిల్లా గవర్నర్లు కన్న పరశురాములు, కొత్తపల్లి జాన్ బన్నీ, రెడ్ క్రాస్ సొసైటీ జనగామ జిల్లా చైర్మన్ డాక్టర్ డి. లవకుమార్ రెడ్డి, జిల్లా చైర్మన్లు పి. హరికిషన్ రెడ్డి, ఆర్.రమణారెడ్డి, రీజియన్ చైర్మన్ కలువల భాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వై.సుధాకర్, విద్యాసంస్థ ల నాయకులు ఇ.ప్రభాకర్‌రెడ్డి, చిర్రా ఉపేందర్ ఒడ్డి, బార్ అసోసియేషన్ నాయకులు వి. ప్రసాద్ రావు, ఏ. బిక్షపతి, పుర ప్రముఖులు జే. సోమిరెడ్డి, ఫజ్జూరి లక్ష్మీనర్సయ్య, ఎం డి. దస్తగిరి, ఎం డి. అబ్దుల్లా, జమాల్ షరీఫ్, మాజీదఫ్సర్, అల్లాడి ప్రభాకర్ రావు, ఎన్. రవీందర్, జి. ప్రమోద్కుమార్ గుప్త, కష్టాజీవన్ బజాజ్ తదితరులున్నారు.

అర్హులైన ప్రతి టీచర్ ఓటరుగా నమోదు చేసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హత కలిగిన ఉపాధ్యాయుల కోసం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో 3 ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం పేర్కొన్నారు. విద్యాశాఖాధికారి కార్యాలయం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్ఏ, ఆర్ఆర్, యూనిట్ 1), మీడియా కేంద్రం (ఐడీఓసీ)లో అర్హత కలిగిన అందరు ఉపాధ్యాయ ఓటర్లు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. అలాగే జిల్లాలో ఉపాధ్యాయులందరూ వంద శాతం ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అదే విధంగా జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీఓ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, ఎంపీడీఓ కార్యాలయాలు, ఎంఈఓ కార్యాలయాల్లో కూడా ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఆయా మండలాల పరిధిలో అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఈ ఓటరు నమోదు కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

తెలంగాణ రైతులను మోసం చేసిందే బీఆర్ఎస్

- రుణమాఫీ కోసం ధర్నాలు చేయడం హాస్యాస్పదం
- వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే మంచిది
- రాష్ట్ర ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం
- పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ రైతాంగాన్ని పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేయడం తో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గత మూడురోజులుగా జరుగుతున్న చండీహోమంలో భాగంగా శనివారం నిర్వహించిన చండీ యాగం లో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలు సుఖశాంతులతో ఉండాలని చండీయాగం నిర్వహించామని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులకు రుణమాఫీ చేయకుండా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. రుణమాఫీ కోసం ఎదురుచూసిన రైతులులక్షల్లో రుణమాఫీ వడ్డీలు చెల్లించారని తెలిపారు. రుణమాఫీ కోసం అడిగిన రైతులను మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పోలీసులతో భయపెట్టించింది మరిచిపోయారా అని ప్రశ్నించారు. మల్లన్న సాగర్ ముంపు బాధితులను ఆదుకోకుండా జైల్లో వేయించిన విషయం మరిచిపోయారా ? అని ప్రశ్నించారు. రుణమాఫీపై మాజీ మంత్రి హరీష్‌రావు ధర్నా నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. వాస్తవాలు తెలుసుకొని కాంగ్రెస్ ప్రభుత్వంపట్ల, పాలకుర్తిని యోజకవర్గం గురించి మాట్లాడాలని హితవుపలికారు. రాష్ట్ర ప్రయోజనాలే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రుణమాఫీ చేయడం దేశానికే ఆదర్శమని అన్నారు. రైతుసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. రుణమాఫీ పట్ల బీఆర్ఎస్ ధర్నాలు చేయడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని విమర్శించారు. ఎన్ని జిమ్మిక్కులు చేసిన పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు దయాకర్‌రావును నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

పంటల బీమా పథకాన్ని రద్దు చేసిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. దొడ్డురకం ధాన్యం సాగు చేయవద్దని ప్రచారాలు నిర్వహించిన ఆ పార్టీ పెద్దలే నేడు దొడ్డు రకంధాన్యం గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. రుణమాఫీ తో పాటు సంక్షేమ పథకాల అమలును చూసి ఓర్వలేకనే విమర్శలు చేస్తున్నారని, విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. రుణమాఫీ చేసి రైతులను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దేనిని, వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడవకముందే ప్రజాకర్షణ పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. చెప్పే చరిత్ర బిఆర్ఎస్‌ది, చేసే చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని అన్నారు. అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేసి తీరుతామని, కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే వెనక్కి తీసుకోదని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకు సాగుతుందన్నారు.

ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త హనుమాండ్ల తిరుపతి రెడ్డి, పాలకుర్తి, తొర్రూరు బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, జాటోత్ హమ్యానాయక్, తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నిరంజన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధరావతు సురేష్ నాయక్, నల్ల శ్రీరాములు, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ ఎర్రబెల్లిరాఘవరావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధానకార్యదర్శి బైరు భార్గవ్, మాజీ సర్పంచులు వీరమనేని ఏయాకాంతరావు, పోగు శ్రీనివాస్, మాజీ ఎంపీపీలు గడ్డం యాక సోమయ్య, కారుబోతుల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా నాయకులు బొమ్మగాని భాస్కర్‌గౌడ్, జలగంకుమార్, నునావత్ హరిలాల్‌నాయక్, గోనే మహేందర్‌రెడ్డి, పాలకుర్తి మాజీ ఉపసర్పంచ్ మారం శ్రీనివాస్, నాయకులు పెనుగొండ రమేష్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-జనగామ

ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడాలని సీపీఐ(ఎం) రఘునాథ్ పల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ అన్నారు. శనివారం రఘునాథ పల్లి మండలం ఇబ్రహీంపూర్‌లో గ్రామశాఖ మహాసభ జరిగింది. మహాసభకు సూచికగా ముందుగా పార్టీ సీనియర్ నాయకులు పండగ ఆంజనేయులు సీపీఐ(ఎం)జెండా ఆవిష్కరించారు. అనంతరం మహాసభ శివార్ల చిన్నఅంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహేందర్ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం తన నియంతృత్వ పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ సంపదను కొల్లగొట్టి అంబాని, ఆదానీలకు దోచిపెట్టి ప్రజలపై భారాలు వేస్తున్నారని ఆయన మండిపడ్డారు. దేశంలో నిత్యవసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలుపెరగడం ఆందోళనకరమన్నారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన ఒక్కసారికూడా ప్రజలపై పడే భారాలను తగ్గించే ప్రయత్నం చేయకపోవడం దారుణం అన్నారు. దీనిని బట్టి మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు ఏ విధంగా అవలంబిస్తున్నారో తేటతెల్లమవుతుందన్నారు.

రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చినహామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి కనపడటం లేదన్నారు. ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ముఖ్యమైన గ్యారెంటీ రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అందరికీ అందలేదన్నారు.అలాగే ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇప్పటికీ ఎవరికి చెందలేదన్నారు. రుణమాఫీచేసే విషయంలో ప్రభుత్వం అనేక కొర్రీలు పెడుతున్నారని రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతు రుణమాఫీ చేసి ఆరు గ్యారెంటీలను ఎలాంటి షరతులు లేకుండా అందరికీ అందేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి 8నెలలు కావస్తున్నా గత బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ నేటి కాంగ్రెస్ ప్రభుత్వంగాని ఇప్పటివరకు ఏ ఒక్కరికి కొత్త రేషన్‌కార్డు ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చినహామీలు నేటి వరకు పూర్తిస్థాయిలో అమలు కాలేదు అన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చడం సరైనది కాదన్నారు. పేదల ఇండ్లు కూల్చేముందు వారికి ప్రత్యామ్నాయ ఉపాధి, నివాస గృహాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో నిరుద్యోగ సమస్య చాలా తీవ్రంగా ఉందని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా పరిశ్రమలు ఏర్పాటు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించాలని వారు అన్నారు.



జిల్లాలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని అన్యాక్రాంతమైన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ఇల్లులేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలకు పంపిణీ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు భవిష్యత్తులో సిపిఎం పార్టీ ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. అనంతరం మహాసభలో నూతన గ్రామ శాఖ ఎన్నుకోవడం జరిగింది. సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శిగా సర్జన మల్లేష్‌ను ఎన్నుకోవడం జరిగింది.

ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకులు గ్యార నర్సింగరావు, సజ్జన రమ, గ్యా రశారద, పర్రెసరూప, గ్యారలక్ష్మి, మల్యాపురం ఉమారాణి, పండుగ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రైతాంగ సాయుధ పోరాట కేంద్రాలను సందర్శించిన కేరళ బృందం



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కేంద్రాలను కేరళ సీపీఐ(ఎం) (యుటిఎఫ్) జితేష్ ఆధ్వర్యంలో సందర్శించారు. శనివారం పాలకుర్తి మండలంలోని చారిత్రక నేపథ్యం కలిగిన వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మనాటి పోరాటపటిమను, దేశముఖ్ రాపాక రామచంద్రారెడ్డి సామాన్య ప్రజలపై జరిపిన ఆగడాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, పాలకుర్తి మండల కార్యదర్శి మాచర్ల సారయ్య , చిల్పుర్ మండల కార్యదర్శి సాదం రమేష్, ఎస్ డబ్ల్యూయుటిఎఫ్ జిల్లా నాయకులు జె. నాగేశ్వరరావు, రాయల శ్రీనివాసరావు, జక్కంపూడి కృష్ణ, కేరళ బందానికి నాటి చరిత్రను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట పురిటిగడ్డను చూసి వారి హదయం పులకించి పోయిందని తెలిపారు. సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రపుటల్లో లిఖించ బడిందన్నారు. సీపీఐ(ఎం) నిర్వహిస్తున్న పోరాటాలవైపు దేశం ఎదురు చూస్తుందనీ తెలిపారు. ఎర్రజెండా రాజ్యం వస్తేనే దేశంలో నీ సామాన్య ప్రజలు బ్రతుకులు మారుతాయి అని వివరించారు. ఎర్రజెండా రాజ్య స్థాపన కోసం వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి తో మరిన్ని సమర శీల ఉద్యమాలను నిర్వహించాల్సినా అవరం వుందని పిలుపునిచ్చారు. రజాకారులను, భూస్వాములను తరిమికొట్టి నా ఈ గడ్డమీద నాలుగు వేలమంది రక్తతర్పణ చేసింది కమ్యూనిస్టు యోధులేనని గుర్తు చేశారు.

నిజం నిప్పులాంటిదని చరిత్రను వక్రీకరించే మతోన్మాదులకు ప్రజాక్షేత్రంలో ఎప్పటికైనా గుణపాఠం తప్పదని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం పాలనలో భారత రాజ్యాంగాన్ని విస్మరించి మనువాద సిద్ధాంతాన్ని ఆచరిస్తుందని విమర్శించారు. వీర తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల భూములు భూస్వాముల నుండి పేదలకు పంచబడినాయని వేల గ్రామాల్లో గ్రామ రాజ్యాలు ప్రజలు ఏర్పాటు చేసుకున్నారని పేర్కొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘణపురం

మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన వారి కుటుంబ సభ్యులను మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి శనివారం పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. వంశీధర్‌రెడ్డి పరామర్శించిన వారిలో గుగ్గిళ్ల చిన్న సోమయ్య, వడిచర్ల గ్రామంలో గండి పోషయ్య, రాసాల వెంకటేష్, జమగామలోని శాడ ఎల్లమ్మ కుటుంబాలు ఉన్నాయి. ఈ పరామర్శలో వారితో పాటుగా మండల పార్టీ ప్రెసిడెంట్ కొల్లూరి శివ కుమార్ , రాష్ట్ర యువజన నాయకుల కిసర దిలీప్ రెడ్డి, జిల్లా కార్యదర్శి దామెరా నాగారాజు, ఏలే మూర్తి, బుషిగంపల ఆంజనేయులు, పిట్టల రాజు, మండల యూత్ ప్రెసిడెంట్ చిటకోడూరు సంపంత్, మైనార్టీ మండల అధ్యక్షులు ఎండీ అబ్బాస్, నెలపోగుల గ్రామ శాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్, మాజీ ఎంపీటీసీయాదయ్య, గుగ్గిళ్ల కొమురయ్య, గొలనుకొండ నాగరాజు, వడ్డీచర్ల గ్రామ శాఖ కోతి రాములు, మాజీ ఉపసర్పంచ్ చిట్టుకుల వెంకటేష్, పసునూరి ఉపేందర్, సోమ నర్సయ్య, గండి నర్సయ్య, సళ్ళ సత్యం, గండి దశరద, దయ్యాల అంజయ్య, గుండా అబ్బయ్య తదితరులు ఉన్నారు.

ఈనెల 7 న జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో అక్టోబర్ 7వ తేదీన సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్య క్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నేడోక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కు రావద్దని, కలెక్టర్ ఒక ప్రకటన లో తెలిపారు.

దేశాయిపేట ఫిల్టర్ బెడ్ పరిధిలో నీటి సరఫరా ఆలస్యం

వరంగల్ : వరంగల్ దేశాయిపేట ఫిల్టర్ బెడ్ పరిధిలో నీటి సరఫరా ఆదివారం ఆలస్యం అవుతుందని ఫిల్టర్ బెడ్ పరిధిలోని ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని బల్దియా ఈఈ శ్రీరామోజుశ్రీనివాస్ నేడోక పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం సుమారు 5-6 గంటలు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడం వల్ల ధర్మసాగర్ నుండి రా వాటర్ ఫిల్టర్ బెడ్‌కు చేరుకోవడం ఆలస్యం అవుతుందన్నారు.

ఝాన్సీరెడ్డిని పరామర్శించిన వేం నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



గత మూడు రోజుల క్రితం జరిగిన వేదిక ప్రమాదంలో కాలు విరిగి హైదరాబాదులో గల హైదర్గూడా లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిని శనివారం సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి ఝాన్సీ రెడ్డిని పరామర్శించారు. ఝాన్సీ రెడ్డి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఝాన్సీరెడ్డికి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు సొసైటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ఎంపీ వెంకటస్వామి జయంతి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా క్రీడలు, యువజన, పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్‌పింకేష్ కుమార్‌తో కలిసి శనివారం కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధ్యక్షతన మాజీ కేంద్ర మంత్రి, పార్లమెంట్ సభ్యులు గడ్డం వెంకటస్వామి 95వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గడ్డం వెంకటస్వామి చిత్రపటానికి వారు పూలమాలలు వేసిని వాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల, పర్యాటక అధికారి వెంకటరెడ్డి, డీఏఓ రామారావు నాయక్, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారిణి చౌడేశ్వరి, డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్ ఇతర జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టు తొలగింపు

నవతెలంగాణ-పాలకుర్తి



గత మూడు రోజుల క్రితం బలమైన ఈదురుగాలులతోపాటు భారీవర్షం కురవడంతో మండలంలోని సిరిసన్న గూడెం వలిమిడి గ్రామాల మధ్య చెట్టు కూలి వాహనదారులకు అనేక ఇబ్బందులు తలెత్తడంతో స్పందించిన వ ల్మిడి గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య, వీరమల్ల బా బయ్య, తండా మల్లయ్య, మాజీ సర్పంచ్ రాపర్తి కొమురయ్యలు శనివారం శ్రమదానం చేసి రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్టును తొలగించడంతో వాహనదారు లు అభినందించారు. రోడ్డుకు అడ్డంగా చెట్టు ఉండడంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనబడే పరిస్థితి లేదని, దీంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వాటిని నివారించేందుకుఉపాధ్యాయులు,మాజీసర్పంచ్ చేసిన కషి అభినందనీయమనిఅన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వీరమల్ల శ్రీకాంత్, వీరమల్ల సాయి, వీరమల్ల వెంకన్న లు పాల్గొన్నారు.

ఝాన్సీరెడ్డి కోలుకోవాలని ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పాలకుర్తి

గత మూడు రోజుల క్రితం నియోజకవర్గం లోని తొ ర్రూరు పట్టణ కేంద్రంలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమ వే దిక కూలిన ఘటనలో కాలువిరిగి గాయపడిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి త్వరగా కోలుకొని ప్రజా జీవితంలోకి రావాలని శనివారం కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు ఆధ్వర్యంలో మండలంలోని విస్నూరులో గల రమాసత్యనారాయణస్వామి ఆలయంలో గ్రామస్తులతో కలి సి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలగని యాకయ్య గౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వనమాల ఉపేందర్, సోషల్ మీడియా గ్రామ కోఆర్డినేటర్ మాడిశెట్టి ఉపేందర్, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ అధ్యక్షులు, మాజీ వార్డ్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన బర్ల సిద్దులు వైద్య సహాయ ఖర్చులను కడియం శ్రీహరి చేతుల మీదగా శనివారం ముఖ్యమంత్రి సహా య నిధి చెక్కును అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సమితి డైరెక్టర్ వేములకృష్టారెడ్డి, మాజీ ఎంపీటీసీ మీసా ల కృష్ణ, జిల్లా నాయకులు బిట్ల బాబు, మండల నాయకులు నాగరాజు, కుమా రస్వామి, మాజీ జడ్పీటీసీ కిష్టయ్య, విజయభాస్కర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-పాలకుర్తి

వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు ఉపాధ్యాయులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసిల్దార్ శ్రీనివాస్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలో గల తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, విద్య వనరుల అభివద్ధి కార్యాలయంలో ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటర్ల నమోదు రూల్స్, 1960 లోని రూల్ 31 (3) ప్రకారం పబ్లిక్ నోటీసు జారీ - 30.09.2024 జారీ అవుతుందని తెలిపారు.

ఉపాధ్యాయులందరూ తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐరాకేష్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

వర్గీకరణ అమలు చేశాకే పోస్టులు భర్తీ చేయాలి

ఎంఎస్‌పి అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ

నవతెలంగాణ-సర్వేల్

నిండు అసెంబ్లీలో దేశంలో మేమే ముందు వర్గీకరణను అమలు చేస్తామని, ఆర్డినెన్స్ తీసుకొచ్చైన అన్ని నోటిఫికేషన్లలో వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామక ప్రక్రియ చేపడుతామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డిగ ఇచ్చిన మాటను తప్పారని ఎంఎస్‌పి అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ. అన్నారు. శనివారం సర్వేల్ మండల కేంద్రంలోని వినాయక ఫంక్షన్ హాల్ లో ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ వీహెచ్పీఎస్ అనుబంధ సంఘాలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మోసాన్ని నిరసిస్తూ ఈనెల 9న తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలో నల్ల జెండాలతో నిరసన ప్రదర్శనలు. చేయాలని అన్నారు.

బచ్చన్నపేట : ఎస్సీవర్గీకరణకు ఆర్డినెన్స్ తీసుకువచ్చాకే ఉద్యోగాలు భర్తీ చేయాలని ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు గద్దల కిషోర్ మాదిగ అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి మండల ఇన్చార్జి పాకాల కుమారస్వామి మాదిగ సభాధ్యక్షు వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మాదిగలు, ఉపకులాల ప్రజలకు దక్కాల్సిన ఉద్యోగ అవకాశాలను మాలలకు దోచిపెడుతూ వర్గీకరణను విస్మరించి ప్రకటనలు చేస్తూ మాదిగలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు గువ్వల రవి మాదిగ, నిర్మల భాస్కర్ మాదిగ, అల్వాల నర్సింగరావు మాదిగ, నల్ల అంజయ్య మాదిగ, అల్వాల అనిల్ కుమార్ మాదిగ, రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారానికి ఎర్రజెండానే మార్గం

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజల సమస్యల పరిష్కారం ఎర్ర జెండాతోనే పరిష్కారమవుతుందని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి అన్నారు. శనివారం పట్టణంలోని తోట భిక్షం నగర్ శాఖ మహాసభలు అనిత, రషీద్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం మతకలహాలు సృష్టించి అరాచకానికి పాల్పడుతున్నారని ఆరోపించారు.దేశ సంపద తాకట్టు పెడుతూ దేశాన్ని అధోగతి పాలుజేస్తుందని మండి పడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు పేదలకు సౌకర్యాలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. అకాల వర్షానికి నష్టపోయిన కుటుంబాలకు నష్టపరిహారం అందించడంలో జాప్యం తగదని హితవు పలికారు. ఈమహాసభలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి, హేమానాయక్, తజ్జు, గుండుసురేష్, పార్టీ సభ్యులు పాల్గొన్నారు. నూతన కార్యదర్శులుగా ఇదునూరి రేణుక, ఎండీ. రషీద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

నూతన ధ్వజస్తంభం పున:ప్రతిష్ఠా కరపత్రం ఆవిష్కరణ

నవతెలంగాణ-గార్ల:

మండలంలోని మర్రిగూడెం సమీపంలో ఉన్న శ్రీ వేట వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఈ నెల 13న జరిగే నూతన ధ్వజస్తంభం పున:ప్రతిష్ఠా కార్యక్రమం అనంతరం నిర్వహించే బ్రహ్మోతత్సవాల లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. స్థానిక శ్రీ వేట వెంకటేశ్వర ఆలయం లో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్యకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఎండోమెంట్ అధికారి సమత, భక్తులతో కలిసి శ్రీ వేట వెంకటేశ్వర స్వామి నూతన ధ్వజస్తంభం పున:ప్రతిష్ఠా మహోత్సవ కర పత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం పూజారి భూక్య కాంతారావు అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కనకదుర్గమ్మ మండపానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, కాంగ్రెస్ నాయకులు అజ్మీర బన్సీలాల్, బానోత్ రవి, బి.నాగేశ్వరావు, ఎన్. ప్రవీణ్, కుమార్, జె.రమేష్, రాముగౌడ్,యాకుబ్ పాషా, బి.సురేష్, భక్తులు పి.రమేష్ బాబు, పి.కుటుంబ రావు, కె.ఉపేందర్, బి.హరి, భూక్య కస్నా నాయక్, బి.రాంసింగ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

ఏజెన్సీ గ్రామాన్ని సందర్శించిన రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ-గూడూరు



కనీసం రహదారిలేని ఏజెన్సీ గ్రామమైన మండలంలోని మట్టేవాడ గ్రామ పంచాయతీ దొరవారి తిమ్మాపురం గ్రామాన్ని శనివారం మహ బూబాబాద్ ఆర్డిఓ అలివేలు. గూడూరు తహసీల్దార్ శ్వేతలు శనివారం సందర్శిం చారు. దొరవారి తిమ్మాపురం గ్రామ ప్రజలకు ఓటు హక్కు వినియోగించుకునే విధంగా పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని వచ్చిన ఫిర్యాదుల మేరకు కలెక్టర్ ఆదేశాలతో సందర్శించారు. గ్రామంలో ఓటర్లతో మాట్లాడారు. కార్లాయి నుండి దొరవారి తిమ్మాపురం వరకు ట్రాక్టర్‌లో ప్రయాణించి సందర్శించారు. ఈ సందర్శనలో అధికారుల వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లయ్య,మట్టేవాడ కార్యదర్శి రమేష్, అంగన్‌వాడీటీచర్ అనూష పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు సీఐ జగదీష్

నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 8న జిల్లా ఎస్పీ సుధీర్ రామ్‌నాథ్‌కేకన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏవీ ఫంక్షన్‌హాల్ లో జరుగు మెగా జాబ్ మేళాను తొర్రూరు సర్కిల్ పరిధిలోని నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు సీఐ జగదీష్ తెలిపారు. ఉదయం 9 గంటల నుండి ప్రారంభమయ్యే ఈమెగా జాబ్ మేళాలో 40 కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటారని, 2 వేల మందికి ఉద్యోగాలు లభించే అవకాశం ఉంటుందన్నారు. అర్హతలను బట్టి రూ.12 వేల నుండి ఆపైన జీతాలు ఉంటాయని తెలిపారు. పదవ తరగతి నుండి డిగ్రీ చదివిన వారు, డిప్లొమా , టెక్నికల్ అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. పోలీసు వారు సూచించిన క్యూ ఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని సీఐ జగదీష్ కోరారు.

సమతా విద్యాసంస్థల ఆధ్వర్యంలో

ఘనంగా బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-తొర్రూరు



భారతీయ సాంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం మనపై ఉందని సమతా విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటా రఘునాథరెడ్డి అన్నారు. శనివారం సమతా విద్యాసంస్థల ఆధ్వర్యంలో డిగ్రీ, పీజీ కళాశాల ఆవరణలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన విద్యాసంస్థల కరస్పాండెంట్ కోట రఘునాద రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. పే.బతుకమ్మ పాటలలో తెలంగాణ ప్రజల జీవన స్థితిగతులు, పోరాటాలు దాగి ఉన్నాయని ఆయన తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను రక్షించి ముందు తరాలకు అందించవలసిన బాధ్యత నేటి విద్యార్థుల మీద ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపాల్‌లు వెంకన్న, రవీందర్, నవీన్, చంద్రభాను, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురు ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ మర్సకట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శనివారం విద్యార్థులు తీరొక్క పూలతో బతకమ్మలను అందంగా ముస్తాబు చేసి, బతుకమ్మ పాటలు పాడుతూ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ అరిగకూటి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రకతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ అని, తొమ్మిది రోజులపాటు మహిళలు ప్రకతిని పూజించే పండగని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలను సమైక్యత పరచడంలో ప్రముఖ పాత్ర పోషించిందని, బతుకమ్మ పండుగను ఒక తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా నేడు ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరూ గొప్పగా జరుపుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, ప్రకాష్ బాబు, కవిరాజ్, రఘురాం, నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, రామ్మూర్తి, సుధాకర్, శ్రీనివాస్, బాబు, మహేందర్, యాకన్న, సతీష్, సుభాష్ అధ్యాపకేతర బందం ప్రదీప్, గౌరీ, లక్ష్మణ్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీజేసీకి వైర్‌లెస్ మైక్ సెట్ బహుకరణ

నవతెలంగాణ-నెల్లికుదురు

మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు సిరికొండ విక్రమ్ కుమార్ అధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వైర్లెస్ మైక్ సెట్ ను బహుకరించినట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు శనివారం రూ.10 వేల రూపాయల విలువచేసే వైర్‌లెస్ మైక్ సెట్ ను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సేవలు గణనీయమైనవని, మైక్ సెట్ ను ఈ నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బహుకరించడం ఎంతో అభినందనీయమన్నారు. దాతలు ముందుకు వచ్చి బడుగు, బలహీన వర్గాల పిల్లలు చదివే కళాశాలను అభివద్ధి చేసినందుకు, కషి చేసినందుకు వారికి కతజ్ఞతలన్నారు. ఈకళాశాల లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివద్ధి కోసం దాతలు ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరినట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సభ్యులు కవిత, పయావుల ప్రవీణ్ యాదవ్, రమేష్, అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పైప్ లైన్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం:



మండలంలోని గంధంపల్లి, కొత్తపేట పైపులైన్ పనులను శనివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. కొత్తపేటలోని కొమరం భీమ్, ఎస్సీకాలనీ, హేమల తండా ప్రజలకు గత కొంత కాలంగా నీటి ఎద్దడి సమస్యతో ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా స్పందించిన ఎమ్మెల్యే రూ,ఐదు లక్షలు వారి సొంత నిధుల నుంచి మంజూరు చేయించి పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కారు పోతుల రామ్మూర్తి, ధనసరి వీరభద్రం, బొమ్మగంటి రాంబాబు, పుల్లూరు బాలరాజు, పసుపులేటి సతీష్, గట్టు శ్రీను, సంతోష్, లింగయ్య, మిస్సు రామయ్య, అశోక్ రెడ్డి, జలగం ఉపేంద్ర, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటాలతోనే సాధ్యం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు గునిగంటి రాజన్న

నవతెలంగాణ-నెల్లికుదురు



ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కారం కావాలంటే అది పోరాటాలతోనే సాధ్యమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యుడు గుడిగంటి రాజన్న అన్నారు. నైనాల గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ మహాసభ తోట నరసయ్య అధ్యక్షతన సమావేశాన్ని శనివారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని దుయ్యబట్టారు. కేంద్రం రోజురోజుకు దోపిడి వ్యవస్థను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ ఆర్థిక సొత్తును మిక్కుతూ పరిపాలనను చేస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఏమాత్రం లేదని ఆరు గ్యారంటీ లను పూర్తిస్థాయిలో అమలు చేస్తామని చెప్పి నేటి వరకు పూర్తి చేయకపోవడం ప్రజలను మోసం చేసినట్లు అని అన్నారు. రైతు రుణమాఫీ రూ.రెండు లక్షలు చేయడంలో విఫలం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు .మహిళలకు 2500 ఇవ్వడంలో జాప్యం ఎందుకు చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. రైతులకు ఎరువులు సబ్సిడీతో ఇవ్వాలని, ఇళ్ల స్థలాలు అనేకంగా ఉన్నాయని ప్రభుత్వ భూములు అన్ని అన్యాక్రాంతం అవుతున్నా గాని ప్రభుత్వం, అధికారులు పట్టించుకోవడంలో నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నారన్నారు. తక్షణమే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పేరుమాండ్ల తిలక్, నాయకులు పేరుమాండ్ల బాబుగౌడ్, ఇసంపెల్లిసైదులు, తొటనర్సయ్య.రామరాజుసమ్మయ్య బాణాల యాకయ్య.బత్తిని వెంకన్న. పి.పుల్లయ్య. తోట శ్రీనివాస్. పి.వెంకన్న. సునిల్ పాల్గొన్నారు.



పేదలకు సీపీఐ (ఎం) చేయూత..

నవతెలంగాణ- మరిపెడ

ఇటీవల కాలంలో గాలివాన బీభత్సానికి చెట్టు కూలి దళితుల ఇండ్లు నేలకు కూలిన విషయం తెలిసిందే. ఆ బాధితులకు సీపీఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం గుండెపూడి గ్రామంలో వడ్లకొండ వీరన్న, సోమక్క, రాజేష్ కుటుంబాలకు ఒక్కంటికి 25 కేజీల బియ్యం చొప్పున పంపిణీ చేసి సీపీఐ(ఎం)వారికి భరోసా కల్పించింది. ఈ సందర్భంగా గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గుండగాని మధుసూదన్ మాట్లాడుతూ ఘటన జరిగి నాలుగు రోజులు అవుతున్నా అధికారులు వచ్చి చూసి వెళ్లారే తప్ప వారికి తక్షణసాయం కింద ఎలాంటి సాయం చేయలేదని మధు విమర్శించారు. ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిఎడల సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బాధితులకు బాసటగా ఆందోళన పోరాటాలు చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు బోడపాట్ల రాజశేఖర్, షేక్ షరీఫ్, నాయకులు ఇమామ్ సాబ్, వడ్లకొండ ఉప్పలయ్య వెంకన్న, కలకొండ మహేష్, తదితరులు ఉన్నారు.

కడసారి వీడ్కోలుకు కదిలిన రాజకీయ నేతలు

జనసంద్రమైన వ్యవసాయ క్షేత్రం

నూకల నరేష్‌కు ఘననివాళులు

నవతెలంగాణ- మరిపెడ

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్‌రెడ్డి మరణ వార్త తెలిసి కడసారి వీడ్కోలు పలకటానికి వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రజలు కదిలివచ్చారు. పలువురు రాజకీయ నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. శనివారం పురుషోత్తమాయగూడెం ఆయన వ్యవసాయ క్షేత్రంలో ప్రజల సందర్శన కోసం పార్థివదేహాన్ని ఉంచారు. వ్యవసాయ శాఖ మార్కెటింగ్ సహకార చేనేత జోళి శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ గహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి , ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీలు రామసహాయం రఘురాంరెడ్డి, బలరాం నాయక్, మాజీ ఎంపీ ఆర్.సురేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డాక్టర్ మురళీనాయక్ , కోరం కనకయ్య, రేవూరి ప్రకాష్ రెడ్డి, పోయం వెంకటేశ్వర్లు, జగదీశ్వర్ రెడ్డి,కడియం శ్రీహరి, ఎమ్మెల్సీలు తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, కర్నె ప్రభాకర్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు రెడ్యానాయక్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, శంకర్ నాయక్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మారుతినేని ధర్మారావు, సీపీఐ(ఎం), సీపీఐ, బీజేపీ, సీపీఐఎంఎల్ పార్టీల నాయకులు నరేష్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ కమ్యూనిస్టు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జనసంద్రమైన వ్యవసాయ క్షేత్రం...

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్నేహ యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు నూకల నరేష్ రెడ్డి మతి చెందారని తెలియగానే జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన రాజకీయ నాయకులు, వ్యాపారస్తులు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆయన వ్యవసాయ క్షేత్రం జనసంద్రంతో నిండిపోయింది. పోలీసు అధికారులు భారీ బందోబస్తు మధ్య రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం కషి చేసింది. వచ్చిన వారిని వచ్చినట్లు చూసి వెళ్లే విధంగా ఏర్పాట్లు చేశారు. శత్రువునైనా ప్రేమించే గుణం ఉన్న ఆయనను పలు రాజకీయ నాయకులను కంటనీరు పెట్టించింది. వందల ఎకరాల భూములు ఉన్నా ఏనాడు ఎలాంటి రాజకీయ పదవుల కోసం వెంపర్లాడకుండా ప్రజాసేవకే అంకితమైన నూకల నరేష్‌రెడిన్ని ప్రజలు కళ్ళారా చూసుకొని కన్నీటి పర్యంతమయ్యారు.







నూకల నరేష్ రెడ్డి మృతి రాజకీయాలకు తీరని లోటు

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నరేష్ రెడ్డి అకాల మరణం జిల్లా రాజకీయాలకు తీరని లోటని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శనివారం పురుషోత్తమాయగూడెం గ్రామంలో ఆయన వ్యవసాయ క్షేత్రంలో నరేష్ రెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలతో సీపీఐ(ఎం) జిల్లా బృందం ఘనంగా నివాళులర్పించింది.ఆయన వెంట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న, సుర్నపు సోమయ్య, అలవాల వీరయ్య ఆకుల రాజు, మండల కార్యదర్శి దుండి వీరన్న, మండల కమిటీ సభ్యులు కొండ ఉప్పలయ్య ఉన్నారు.

నరేష్ రెడ్డి కి నివాళి :

సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి - నున్నా నాగేశ్వరరావు

నూకల నరేష్ రెడ్డి అకాల మృతి పట్ల సంతాపం తెలిపారు. ఆయన మృతికి సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు నివాళులర్పించారు. నున్నా తో పాటు సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా కమిటీ సభ్యులు ఎస్.నవీన్ రెడ్డి, జిల్లా నాయకులు ఎస్ కేవీపీ మిరాసాహెబ్ తదితరులు మతదేహాన్ని సందర్శించి నివాళలర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

మాజీ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పెద్దవంగర



బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన చిలుక ఎల్లమ్మ (68) వద్ధాప్యం తో మృతి చెందారు. మతురాలి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికఃవఅస్త్ర అందించారు. కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలన్నారు. ఆపదలో వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా కల్పించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, సీనియర్ నాయకులు శ్రీరామ్ సుధీర్, కనుకుంట్ల వెంకన్న, శ్రీరాం రాము, చిలుక భిక్షపతి తదితరులు ఉన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్



ఇటీవల ప్రమాదంలో మరణించిన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కంఠాయపాలెం గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ వీరబోయిన రమేష్ కుటుంబానికి జిల్లాలోని ఏపీవోలు, ఈసీలు, టీఏలు, సీవోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు చేసిన ఆర్థిక సహాయం రూ.39000 రమేష్ ఇద్దరు కూతుర్లపై పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి వారి కుటుంబ సభ్యులకు శనివారం అందజేశారు. ఈకార్యక్రమంలో టీఏల సంఘం జిల్లా అధ్యక్షులు కుక్కల కష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షులు గాంధీ, ఫిల్డ్ అసిస్టెంట్ల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మంచాల కుమార్, తొర్రూరు మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘ అధ్యక్షులు బాలినే సతీష్ , కల్లెడ పర్వతగిరి ఫీల్డ్ అసిస్టెంట్ జంగా లింగమూర్తిలు పాల్గొన్నారు.

వేంశెట్టి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

నవతెలంగాణ-కేసముద్రంరూరల్:

కేసముద్రం మండలంలోని కేసముద్రం గ్రామంలో వేంశెట్టి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులు సత్యనారాయణ కుమారులు నారాయణ, శ్రీను, రమేష్, కష్ణమూర్తి, మహేష్, వేణు లను సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరమార్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపి సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ పరామర్శలో సమ్మి గౌడ్‌తో పాటు కేసముద్రం విలేజ్ మాజీ సర్పంచ్ గుతుప మణి రమేష్, కీర్తి సుధాకర్, ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్, శాగంటి శ్రీను, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఝాన్సీ రెడ్డి కోలుకోవాలని కాంగ్రెస్ శ్రేణుల పూజలు

విజయవాడ కనకదుర్గ ఆలయంలో అభిషేకాలు

నవతెలంగాణ-తొర్రూరు



పాలకుర్తి నియోజకవర్గ పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకోవాలని కోరుతూ తొర్రూర్ మున్సిపల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ భూసాని రాము ఆధ్వర్యంలో శనివారం విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు . ఈసందర్భంగా రాము మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో జరిగిన ఓ ప్రైవేటు కార్యక్రమంలో వేదిక కూలి ఝాన్సీ రెడ్డికి బలమైన గాయాలతో పాటు కాలు విరిగిందని తెలిపారు. ఝాన్సీ రెడ్డి త్వరగా కోలుకొని పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించేందుకు మనోధైర్యంతో ముందుకు సాగాలన్నారు . దురదష్టవశాత్తు స్టేజీ కూలడం వలన ప్రమాదం జరిగిందని త్వరలోనే ఝాన్సీ రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటారని ఎవరు అధర్యపడవద్దన్నారు.ఈకార్యక్రమంలో సర్వి రాజేందర్, సర్వే రమేష్, బ్రహ్మరెడ్డి, బొమ్మన బోయిన రాజు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం కేవీపీఎస్ ప్రతిఘటన పోరాటాలు

జిల్లా కార్యదర్శి దుడ్డేల రామ్మూర్తి

ఘనంగా 26వ వసంతాల ఆవిర్భావ దినోత్సవం...

నవతెలంగాణ-మహబూబాబాద్



సామాజిక న్యాయం కోసం కేవీపీఎస్ ప్రతిఘటన పోరాటాలు నిర్వహిస్తుందని జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కుర్ర మహేష్‌లు అన్నారు. శనివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు 29, 30.వార్డులలో కేవీపీఎస్ 26వ వసంతాల ఆవిర్భావ సందర్భంగా కేవీపీఎస్ జెండాలను.రాయి కంటి సమ్మయ్య, వేమూరి సర్వయ్య లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ అంటరానితనం మహా నేరమని గాంధీ ఇచ్చిన స్ఫూర్తితో 1998 అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలనే లక్ష్యంగా కేవీపీఎస్ ఏర్పడిందన్నారు. కేవీపీఎస్ పోరాటాల ఫలితంగా అనేక హక్కులను సాధించుకున్నామని తెలిపారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులపైన ఎస్సీ, ఎస్టీ, బీసీ అట్టడుగు వర్గాల ప్రజలపై భౌతిక దాడులకు పాల్పడుతుందని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని మార్చి పేదలకు రిజర్వేషన్ సౌకర్యం లేకుండా చేయాలని కుట్ర చేస్తుందన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా మనువాదులు పెట్రేగి పోతున్నారన్నారు. మనువాదాన్ని మట్టుపెట్టాలని, సామాజిక న్యాయం దక్కాలని కేవీపీఎస్ దేశవ్యాప్తంగా అన్ని దళిత సంఘాలతో కలిసి ప్రజా ఉద్యమాలను నిర్వహిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు చీపిరి యాకయ్య, చాగంటి భాగ్యమ్మ, మచ్చ వెంకన్న, రాయి కంటి సమ్మయ్య, నూనె శ్రీనివాస్, బేతమల్ల విజయ, దైద సురేందర్, మట్టి నరేష్, మాదాసు రాజు, శంకర్ సుమలత, అయోధ్య స్వరూప, గుత్తమ్మ, యాక లక్ష్మి, చింటూ శ్రావణి, సునీత, వీరన్నలు తదితరులు పాల్గొన్నారు.

వికాస్ విద్యాసంస్థల్లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

నవతెలంగాణ-మహబూబాబాద్



మహబూబాబాద్ పట్టణం బొడ్రాయి సమీపంలోని వికాస్ జూనియర్, డిగ్రీ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ కార్యక్రమానికి కళాశాలల కరస్పాండెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బిక్కి వెంకటేశ్వర్లు, కళాశాల చైర్ పర్సన్ ఇందిరా, కళాశాల అధ్యాపక బందం విద్యార్థినివిద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై నానే బియ్యం'నాలుగో రోజు బతుకమ్మను ఆట పాటలతో సంబురంగా జరుపుకున్నారు. కళాశాల కరస్పాండెంట్ బిక్కి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ పండుగ మన తెలంగాణ సాంప్రదాయానికి పట్టుకొమ్మలాంటిదని, సాంప్రదాయాలను మనం కొనసాగించాలని విద్యార్థిని విద్యార్థులకు స్ఫూర్తినిస్తూ ప్రసంగించారు. అలాగే చైర్ పర్సన్ ఇందిరా మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు బతుకమ్మ యొక్క ప్రాముఖ్యతను ఈ పండుగ గొప్పతనాన్ని వివరంగా తెలియజేశారు. పార్వతి దేవికి అత్యంత ఇష్టమైన పువ్వులతో బతుకమ్మను తయారుచేసి ఆటపాటలతో జరుపుకునే ఈపండుగ మనకు ఎంతో ఆనందదాయకమైనదని, తెలంగాణ మహిళలు సగర్వంగా జరుపుకునే మన సాంప్రదాయబద్ధమైన పండుగని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. తర్వాత విద్యార్థినిలు బతుకమ్మ పాటలకు చక్కగా ఆడారు. ఈకార్యక్రమానికి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి వీరయ్య, నీల వెంకన్న, ఆసియా నస్రీన్, సునీత, చేపూరి వెంకన్న, యుగంధర్, ఎల్ కిషన్, కష్ణమాచారి, పి.శ్రీనివాస్, వెంకటేశం, విజయ్, నాగ, నరేష్, రాజు, సారంగం, యాకన్న, భిక్షమయ్య అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 11న పద్మశాలి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

పోపా జిల్లా అధ్యక్షుడు బుదారపు శ్రీనివాస్,

మండల ఉపాధ్యక్షుడు కొండ్లె యాకన్న

నవతెలంగాణ-తొర్రూరు

ఈనెల 11న స్థానిక నితిన్ భవన్‌లో మహబూబాబాద్ జిల్లా స్థాయిలో పద్మశాలి విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభా పురస్కార్ కార్యక్రమం నిర్వహించబడుతుందని పోపా జిల్లా అధ్యక్షుడు బుధారపు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కొండయ్య యాకన్నలు శనివారం తెలిపారు. జిల్లాలోని 18 మండలాల్లో పీజీ, మెడిసిన్, ఎంబీబీఎస్, బీఏఎంఎస్, బీడీఎస్ఐఐటి, ట్రిబుల్ ఐటీలలో అడ్మిషన్లు సాధించిన వారికి, ఇంటర్, పదవ తరగతిలో ఉత్తమ గ్రేడ్లు సాధించిన వారికి పద్మశాలి ప్రతిభా పురస్కార్లు అందజేయబడతాయని వారు తెలిపారు.అభ్యర్థులు ర్యాంక్ కార్డు, మెమో జిరాక్స్ కాపీలు, బయోడేటా, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోతో ఈనెల తొమ్మిదవ తేదీ సాయంత్రం ఐదు గంటల లోగా తొర్రూరులోని సంధ్యా ప్రింటర్స్, మహాలక్ష్మి క్లాత్ స్టోర్స్ లో అందజేయాలని, లేదా 9441670 810, 94410 55082, 944067232 పైన తెలిపిన మొబైల్ నెంబర్లకు వాట్సాప్ ద్వారా గాని పంపించాలని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
వరంగల్-ములుగు
ఆదివారం అక్టోబర్ 6, 2024 www.navatelangana.com

కలెక్టరేట్‌లో జి వెంకటస్వామి జయంతి

నవతెలంగాణ-ములుగు



ప్రభుత్వ ఆదేశాల మేరకు కలెక్టరేట్ కార్యాలయంలో అధికారికంగా కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్. మహేందర్ జి, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, డిడబ్ల్యు ఓ ఇంచార్జి శిరీష, డిపిఆర్ఓ రఫిక్, కలెక్టరేట్ పర్యవేక్షకులు మహేష్‌బాబు తదితరులు వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు కేంద్ర మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా ప్రాతినిధ్యం వహించిన వెంకటస్వామి దళిత, బడుగు, బలహీన, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేశారని కొనియాడారు.

యువత దేశానికి ఉజ్వల భవిష్యత్

అధ్యాపకుల కృషి అభినందనీయం
క్రీడా ప్రాంగణానికి 27గుంటలు
ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నవతెలంగాణ గీసుగొండ

దేశ ఉజ్వల భవిష్యత్తు యువత పైన ఆధారపడి ఉందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొనయమాకులలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎమ్మెల్యే దాదాపు రెండు లక్షల సొంత ఖర్చులతో యూనిఫామ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గీసుకొండ జూనియర్ కళాశాల అధ్యాపకుల కృషి అభినందనీయమని వారిని పొగిడారు. సీఎం డిప్యూటీ సీఎం ఆదేశాల మేరకు కళాశాలలను పాఠశాలలను సందర్శించి వాటి అభివద్ధి దిశగా అడుగు వేసేలా కృషి చేయాలని తెలిపారని అన్నారు. విద్యార్థులు ఉన్నతమైన విద్యను అభ్యసించి ఉన్నతమైన కొలువులు సంపాదించాలని అన్నారు. ఎస్ఆర్ఎస్ పి కెనాల్ కు సంబంధించిన 20 గుంటల భూమిని కళాశాలకు కేటాయించి దాని చుట్టూ ప్రహరి ఏర్పాటు చేసి పిల్లలకు క్రీడ ప్రాంగణాన్ని అందుబాటులోకి ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల



అధికార ప్రతినిధి చాడ కొమరారెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొండేటి కుమార్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్,మాజీఎంపీపీ బీమాగాని సౌజన్య, కాంగ్రెస్ మండల నాయకులు వీరగొని రాజ్ కుమార్, గోనె మల్లారెడ్డి, కొమ్ము శ్రీకాంత్, దౌడు బాబు, సునీల్, నరేందర్, డివిజన్ నాయకులు ధూపాకి సంతోష్, ఎమ్మార్వో రియాజుద్దీన్, ఇంచార్జ్ ఎంపీడీవో కమలాకర్, ప్రిన్సిపాల్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 10లోపు నివేదికలు సమర్పించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

ఏటూరునాగారం ఎకో సెన్సిటివ్ జోన్ పరిధికి సంబంధించిన నివేదికలు ఈ నెల 10లోపు సమర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్., డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్‌తో కలసి ఏటూరునాగారంకు సంబంధించి ఎకో సెన్సిటివ్ జోన్ పరిధి నిర్ధారించడానికి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన్య ప్రాణి విభాగం ఏటూరునాగారంకు సంబంధించి ఎకో సెన్సిటివ్ జోన్ పరిధి నిర్ధారించడానికి సంబంధిత శాఖల అధికారులు ఈ నెల 10వ తారీకు వరకు పూర్తి వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని దిశానిర్దేశం చేశారు. అనంతరం ఎకో సెన్సిటివ్ జోన్‌కు సంబంధించిన నోటిఫికేషన్ తయారు చేసి ప్రభుత్వానికి పంపనున్నట్టు తెలిపారు. ప్రకతి సంపదను పరిరక్షిస్తూ, పర్యాటకులను ఆకర్షించేందుకు ఎకో టూరిజం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని, పర్యావరణ హితం, సంరక్షణలో భాగంగా



ఎకో టూరిజం పర్యాటక ప్రాంతాల్లో కొత్త ఆశలను నింపుతోందని, పర్యాటకులకు సహజమైన అరణ్యాలు, పచ్చని చెట్ల వక్షాలు, జలపాతాలు, కొండలు వంటి ప్రదేశాలు ముఖ్య ఆకర్షణగా నిలుస్తున్నాయని అన్నారు. ఈ సమావేశంలో ఎఫ్డిఓ వజ్రారెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేష్, ఇరిగేషన్ ఈ ఈ నారాయణ, జగదీష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ మైన్స్ జయరాజు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఐదు శాఖల అధికారులతో కోళ్ల పరిశ్రమపై విచారణ

- మంచినీళ్ల చెరువు కలుషితమైందని గ్రామస్తుల ఆవేదన
- కోళ్ల పరిశ్రమ మూసేంతవరకు ఉద్యమాన్ని ఆపం : యువత
- నివేదికను జిల్లా అధికారులకు చేరవేస్తాం : అధికారులు

నవతెలంగాణ-రాయపర్తి

కోళ్ల పరిశ్రమ (ఫామ్)ను మూసివేయాలి మంచినీళ్ల చెరువును కాపాడాలి అనే నినాదంతో గత కొంతకాలంగా ఉద్యమించిన రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో కలెక్టర్ సత్య శారదకు శ్రీ సత్యనారాయణ స్వామి పౌల్ట్రీ హచరీస్ మూసివేయాలని వినతి పత్రం అందజేయగా ఆమె ఆదేశాల మేరకు ఆర్డబ్ల్యుఎస్, పొల్యూషన్ డిపార్ట్మెంట్, ఇరిగేషన్, రెవెన్యూ, మండల పరిషత్ ఐదు శాఖల అధికారులు శనివారం జాయింట్ ఎంక్వయిరీ నిర్వహించారు. పౌల్ట్రీ హచరీస్ నుండి కెమికల్స్ చెరువులో కలిసే తీరును పరిశీలించారు. మంచినీళ్ల చెరువు సమీపం నుండి కోళ్ల పరిశ్రమకు ఎన్ని మీటర్ల ఉంటుంది అని మెజర్మెంట్ వేశారు. కోళ్ల పరిశ్రమలో ఎటువంటి మెజర్మెంట్ లేకుండా హుటాహుటినా ఏర్పాటు చేస్తున్న నీటిని నిలువ చేసే గుంటలను పరిశీలించారు. తదుపరి కోళ్ల పేడను, వ్యర్థాలను నిలువ చేసే ప్రాంతాన్ని సందర్శించారు. మంచినీళ్ల చెరువు ఫీడర్ ఛానల్ అయినా టేకుల ఓర్రె నుండి కోళ్ల పేడ, వ్యర్థాలు చెరువులో కలిసే తీరును ప్రత్యక్షంగా చూశారు. తదుపరి చెరువులో కలుషితమైన నీటిని పరిశీలించి నీటిని పరీక్షించడానికి



శాంపిల్స్ తీసుకున్నారు. రెండు రోజుల్లో పూర్తి నివేదిక ఏర్పాటు చేసి రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులకు వివరించడం జరుగుతుందని తెలిపారు. కమిటీ సభ్యులు సంతకాలు చేసిన తర్వాతే ఏర్పాటు చేసిన నివేదికను కలెక్టర్ కు పంపియడం జరుగుతుందని వివరించారు. రాయపర్తి గ్రామ పరిరక్షణ కమిటీ సభ్యులు తెలుపుతూ.. ప్రత్యామ్నాయ మార్గాలు వద్దని కోళ్ల పరిశ్రమను మూసివేయాలని లేకుంటే ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ విచారణలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ కిషన్, మిషన్ భగీరథ డీఏ శ్రీనివాస్, ఏఈ అనూష, ఇరిగేషన్ డీఈ కిరణ్ కుమార్, ఏఈ బాల దాసు, పొల్యూషన్ ఏఈ సుభాష్, ఎంపిఓ ప్రకాష్, ఆర్ఐ చంద్ర మోహన్, సర్వేయర్ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ వ్యవస్థ బలోపేతానికి సర్వోదయ కృషి

నవతెలంగాణ-సంగెం

కుటుంబ వ్యవస్థలు సంతోషకరంగా వున్నప్పుడే సమాజంలో శాంతి, పరస్పర సేవాభావం కల్గి ముందు తరాలకు కుటుంబ వ్యవస్థపై గౌరవం నమ్మకం కలుగుతుందని, అందుకు కుటుంబాల బలోపేతానికి సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కృషి చేస్తుందని ట్రైనింగ్ కోఆర్డినేటర్ ఇందిర అన్నారు. శనివారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మండలంలోని బిక్కోజీ నాయక్ తండాలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు లింగాధారిత హింస నివారణ, మహిళా రక్షణ వ్యవస్థల అనుసంధానంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సోషల్ మీడియా ప్రభావంతో యువత చెడు వ్యసనాలకు లోనౌతున్నారని, మొబైల్ ఫోన్ వాడుతున్న యువతీ యువకులను తల్లి తండ్రులు కచ్చితంగా పర్యవేక్షణ చేయాలనీ సూచించారు, తద్వారా పిల్లల్లో జవాబు దారితనం పెరిగి సోషల్ మీడియా చెడు ప్రభావం పడకుండా నివారించవచ్చని అన్నారు.గ్రామాలలో మహిళలపై, ఆడపిల్లలపై జరుగుతున్న అనేక రకాలైన హింసలను గ్రామ స్థాయిలోనే నివారించడానికి సంస్థ ఏర్పాటు చేస్తున్న మహిళా సహాయత కమిటీలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. సఖి వన్ స్టాప్ తిరుమల



మాట్లాడుతూ సఖి వన్ స్టాప్ సెంటర్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, పోలీస్, స్వధార్ హోమ్స్ సంస్థల అనుసంధానంతో మహిళా సమస్యల పరిష్కారం సాధ్యమౌతుందని, మహిళలు రక్షణ చట్టాలపై, సహకరించే వ్యవస్థలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ వనిత, ఆశ, సుభద్ర, అనిత, అనూష, స్వయం సహాయక సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మేడారంలో విధ్వంసానికి గురైన

అడవిని సందర్శించిన 'వాగ్దేవి' విద్యార్థులు

నవతెలంగాణ-ములుగు

హన్మకొండలోని వాగ్దేవి డిగ్రీ, పిజి కళాశాల బీఎస్సి ఫైనల్ ఇయర్ విద్యార్థులు వక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సుతారి సతీష్ ఆధ్వర్యంలో ఆగస్టు 31న ప్రకతి వైపరీత్యం-పీడనంలో తేడా, వేగవంతమైన సమాంతర గాలుల వలన మేడారం-తాడ్వాయి రహదారికి ఇరువైపులా 204హెక్టార్లలో జరిగిన అటవీ విధ్వంసాన్ని సందర్శించి, జరిగిన నష్టాన్ని చూసి తీవ్ర ఆందోళన చెందారు. ఈ సందర్భంగా క్షేత్ర పర్యటన (ఫీల్డ్ ట్రిప్)కు నేతత్వం వహించిన కెన్ మాన్ అఫ్ తెలంగాణ-పర్యావరణవేత్త డాక్టర్ సతీష్ మాట్లాడుతూ విధ్వంసం జరిగిన ప్రాంతంలో నేల స్వభావం, ఏపే మొక్కలు పూర్తిగా వేళ్లతో సహా పడిపోయాయి. మోడాలుగా మారిన మొక్క జాతులు, ఏపే మొక్కలు నష్టం జరుగకుండా ఉన్నాయి, ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న మొక్కల జాతులు, గుల్మాలు, పొదలు, నష్టం జరగడానికి గల కారణాలను పిల్లలకు ప్రత్యక్షంగా అర్థం చేపించడానికి క్షేత్ర పర్యటనకి తీసుకు వచ్చినట్టు తెలిపారు. ఇలాంటి విపత్తు సాధారణంగా మనం కనీ, విని ఎరుగమని, ఐతే ఎలాంటి జంతువులకు గాని, మనుషులకు గాని నష్టం జరగకపోవడం అదష్టమన్నారు. శాపల్లి, లవ్వాల ప్రాంతంలో కూడా ఇలాంటి విపత్తే జరిగిందని గుర్తు చేశారు. ఏటూరునాగారం అభయారణ్యంలో 334 హెక్టార్లలో అటవీ విధ్వంసం జరిగిందని విద్యార్థులకు వివరించారు. వివిధ జాతుల మొక్కలు ఇక్కడ సహజసిద్ధంగా పెరిగే అవకాశం ఉన్న దరిమిలా,



విధ్వంసం జరిగిన ప్రాంతంలో ఎలాంటి విదేశీ మొక్కల జాతులను ప్రవేశ పెట్టొద్దని తెలిపారు. విధ్వంసం జరిగిన సమయం నుండి ఉన్నతాధికారులు చేబడుతున్న మొక్కల లెక్కింపు, నెంబర్లు వేయడం క్షేత్ర స్థాయిలో ఆశాజనకంగా ఉందని అన్నారు. పడిపోయిన వక్షాలు ఎవరు తీసుకెళ్లకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. మంగపేట మండలం మల్లూరు సెక్షన్ పూరేడుపల్లి గ్రామపంచాయతీ పరిధి 48కంపార్ట్మెంట్ అటవీ ప్రాంతంలో మూడు వారాల నుండి సుమారు 50 హెక్టార్లలో భారీవక్షాలను తొలగిస్తూ పోడు చేస్తున్న వ్యక్తులు ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించిన సంబంధిత బీట్ ఆఫీసర్లను వెంటనే విధులనుండి తొలగించాలని, మిగతా అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఏ కవిత, కే మనీషా, బి రాజ్ కుమార్ పాల్గొన్నారు.



జర్నలిస్ట్ పరపతి సంఘం కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండల కేంద్రంలో నియోజక వర్గ జర్నలిస్ట్ పరపతి సంఘం 5వ వార్షికోత్సవం సందర్భంగా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి అధ్యక్షులుగా మోడెం రఘుమాదవ్, ఉపాధ్యక్షులుగా అలువాల భిక్షపతి, ప్రధాన కార్యదర్శిగా గుల్లపెల్లి ఉమెందర్, సహాయ కార్యదర్శిగా బిర్రు కరుణాకర్, కోశాధికారిగా తాళ్లపెల్లి రమేష్, సహాయ కోశాధికారిగా పరిపాటి కిరణ్ కుమార్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా జోగుల సంపత్, దొడ్డ శ్రీనివాస్, పులి రమేష్, మునుగోటి అనిల్, ఆత్మకూరి వాసు ఎన్నికయ్యారు.

ధరల పెరుగుదలతో సామాన్యులపై భారం

ఎంసీపీఐ(యు) మండల కార్యదర్శి జన్ను రమేష్

నవతెలంగాణ-చెన్నారావుపేట

రోజు రోజుకూ పెరుగుతున్న నిత్యవసరాల ధరలు సామాన్యుడిపై భారం పడుతుందని ఎంసీపీఐ(యు) మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉల్లి గడ్డ, అల్లం, ఎల్లిగడ్డ నిత్యవసర ధరలు సామాన్య ప్రజలకు గుదిబండగా మారాయన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉల్లిగడ్డ, అల్లం, ఎల్లిగడ్డ ధరలతో పాటు నిత్యవసర ధరలు జియో, ఎయిర్ టెల్ రీఛార్జి ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలతో ఆడుకుంటుందన్నారు. కార్పొరేట్ వ్యవస్థను పెంపొందించడం కోసం సామాన్య ప్రజలపై మోయలేని భారాలు మోపడం సరైన పద్ధతి కాదన్నారు. పేదలకు రేషన్ షాపుల ద్వారా నిత్యావసర సరుకులు చక్కర, గోధుమలు, నూనె లాంటివి ఉచితంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు.





కానిస్టేబుల్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన దబ్బెట విజేందర్ ఇటీవల రోడ్ ప్రమాదంలో మరణించగా స్థానిక కాంగ్రెస్ నాయకులు శనివారం విజేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్, నాయకులు చలపతిరావు, గురువారావు, దేవేందర్‌రావు, సాయిలు, శ్రీనివాస్‌రావు, రాంచందర్, రమేష్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లకుంట తండా శివారులో శనివారం ఎస్సారెస్పీ కెనాల్ కాలువలో గుర్తుతెలియని మృతదేహం కొట్టుకురావడంతో ఎస్సై రాజు ఆధ్వర్యంలో పోలీసులు ఎస్సారెస్పీ కెనాల్ వద్దకు చేరుకొని గాలింపు చర్యలు చేపట్టారు.



తండాలో పోలీసుల కార్డెన్ సెర్చ్

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని రామన్నకుంట తండాలో పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, నెక్కొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రమోహన్, చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో 50మంది పోలీస్ సిబ్బందితో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా 30 లీటర్ల గుడుంబా, 1100 లీటర్ల బెల్లం పానకం, 3చక్కెర బస్తాలు, 10 కిలోల బెల్లాన్ని స్వాధీనం చేసుకొని ఎక్సైజ్ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రామన్నకుంట తండావాసులకు గుడుంబా తయారు చేసిన అమ్మకాలు చేపట్టిన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో నర్సంపేట ఇన్స్పెక్టర్ రమణ, దుగ్గొండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి రమణ, ఖానాపురం, నెక్కొండ, నల్లబెల్లి ఎస్ఐలు, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్లు, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



అన్నపూర్ణదేవిగా దుర్గామాత

నవతెలంగాణ- నెక్కొండ

నెక్కొండ శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని శనివారం అన్నపూర్ణ దేవి రూపంలో అలంకరించి పూజలు చేశారు. అమ్మవారి ఉత్సవ మూర్తికి, ఆలయంలో కొలువు దీరిన దేవతా మూర్తులకు విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి, వేద జ్యోతిష పండితులు బూరుగుపల్లి శ్రావన్ శాస్త్రి, అనుముల గోపాల కష్ణమూర్తి నిత్య పూజ చేశారు. బీఆర్ఎస్ నాయకులు, సీనియర్ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మానస దంపతులు పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అమ్మవారి ఉత్సవ విగ్రహ దాతలు మార్త రాజురజిత దంపతులు ,మాలాదారులు దుగ్యాల అఖిల్, ఆదిత్య, గుండం ప్రశాంత్ , శ్రీరామలింగేశ్వర సేవా సమితి సభ్యులు పొక్కుల ధనిష్ట, మోడెం రాహుల్,బన్నీ , సాహిత్ రాఘవేంద్ర, అన్ను పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని కొమ్మల గ్రామానికి చెందిన మామూనూరి శ్రీనివాస్ ఇటీవల కాలంలో మరణించారు.ఈ విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం బాలకిషోర్‌రెడ్డి అల్లం మర్రి చేతులమీదుగా రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో వీరగోని రాజకుమార్, మాదాసి రాంబాబు,స్వామి,దునికే కొమరయ్య,బాబు, తిరుపతి తదితరులు ఉన్నారు.



సద్దుమణిగిన సహకార సంఘ భూ వివాదం

హద్దులు నిర్ణయించిన రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ-మంగపేట

కొంత కాలంగా వివాదంలో నలుగుతున్న మండలంలోని మల్లూరు సహకార సంఘం భూ సమస్య రెవెన్యూ అధికారుల చొరవతో సద్దు మనిగింది. శనివారం పోలీసులు రెవెన్యూ అధికారులతో మల్లూరు చేరుకున్న సహకార సంఘం చైర్మన్ తోట రమేష్ సిఈఓ ఎస్ జగన్నాథం, సంఘం డైరెక్టర్లు వివాదంలో ఉన్నా సర్వే నెంబర్ 9లోని భూమిని రెవెన్యూ అధికారులకు చూపించారు. గ్రామ ప్రజలు, వ్యవసాయ సహకార సంఘం సభ్యులు, అధికారుల సమక్షంలో మల్లూరు గ్రామ నక్షా ప్రకారం ఇన్చార్జి తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో సర్వేయర్ సఫీయ కొలతలు తీసి సర్వే నెంబర్ 9లోని 17గుంటల భూమి సహకార సంఘంకు చెందినదిగా గుర్తించి హద్దులు నిర్ణయించారు. ఈ క్రమంలో సర్వేనెంబర్ 10లో ఇంటి నిర్మాణం కోసం గుంతలు తవ్విన మల్లూరు గ్రామానికి చెందిన గద్దె కష్ణ సర్వే నెంబర్ 09లోని కొంత భూమి తనదేనని అధికారులతో సహకార సంఘం సభ్యులతో వాగ్వివాదానికి దిగాడు. ఈ క్రమంలో అధికారులు తమ వద్ద ఉన్న నక్ష, సహకార సంఘం సభ్యులు సమర్పించిన ఆధారాల ప్రకారం హద్దులు నిర్ణయించి ఫెన్సింగ్ వేయించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్ కుడుముల లక్ష్మీనారాయణ వత్సవాయి శ్రీధర్ వర్మ ముకుంద గుడివాడ శ్రీహరి చాద మల్లయ్య గుమ్మడి సోమయ్య కొడవలి రఘు, కోడం బాలకష్ణ దేగల ఆదినారాయణ రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



గాయత్రి అవతారంలో అమ్మవారి దర్శనం

నవతెలంగాణ-గోవిందరావుపేట

శరన్నవరాత్రి దుర్గామాత ఉత్సవాలలో భాగంగా మూడో శనివారం గాయత్రి అవతారంలో అమ్మవారు ప్రజలకు దర్శనం ఇచ్చారు. శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీదేవి శరన్నవరాత్రులలో భాగంగా మూడవరోజు శ్రీగాయత్రి అవతారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. నిత్య హెూమము కలశపూజ లక్ష్మీనరసింహస్వామి అభిషేకము హనుమాన్ అభిషేకం గాయత్రీ మూల మంత్రంతో అభిషేకము శ్రీ డింగరి సునీల్ చార్యులు అజిత్ చార్యులు వారి సమక్షంలో ఘనంగా జరిగినాయి. సూర్య ఐరన్ అండ్ సిమెంట్ బండ సుమలత-మోహన్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.



రావణాసుర వధకు హాజరు కావాలని 'బండి'కి ఆహ్వానం

నవతెలంగాణ-ములుగు

ములుగులో దసరా పర్వదినం సందర్భంగా నిర్వహించనున్న రావణాసురవధ ఉత్సవానికి రావాలని ఆధ్యాత్మిక వాది, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్‌ను ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంద్రకోట కుమార్ ఆహ్వానించారు. శనివారం కరీంనగర్ లో బండి సంజయ్‌ని కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు రావణాసురవధ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఒక్కో రంగంలో సేవలు అందించిన ప్రముఖులకు సన్మానం చేపడుతామని, ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ములుగు ప్రజలకు ఆధ్యాత్మికతపై సందేశం ఇవ్వాలని కేంద్రమంత్రి బండి సంజయ్‌కు విన్నవించారు. దుర్గామాత దీక్ష చేపట్టిన ఆయన దీక్ష విరమణ అనంతరం వస్తానని వారు చెప్పినట్లు కుమార్ తెలిపారు. ఈ ఆహ్వాన కార్యక్రమంలో సామాజికవేత్త కష్ణారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు బైకాని ఓదెలు, మాదం కుమార్, భగవాన్‌రెడ్డి పాల్గొన్నారు.



క్రీడలతో మానసికోల్లాసం : సీఐ

నవతెలంగాణ- ఏటూరునాగారం (ఐటిడిఏ)

క్రీడలు దేహదారుఢ్యంతో పాటు మానాసికోల్లాసం కలుగుతుందని సీఐ శ్రీనివాస్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్ క్రీడామైదానంలో హోప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం సీఐ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో స్నేహసంబంధాలు పెంచుకోవచ్చున్నారు. క్రీడలు విజయవంతం కావాలన్నారు. హోప్ సంస్థ వారు మరిన్ని క్రీడలను నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు తాజొద్దీన్, టీవీఆర్ సూరి, హెూప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఖలీద్, కాంగ్రెస్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు ఆయూబ్, మండల అధ్యక్షుడు చిటమట రఘు, కోఆప్షన్ సభ్యుడు వలియాబీ సలీం, ఫయాజ్, మినాజ్ పాల్గొన్నారు.

రంగాపూర్‌లో ముమ్మరంగా సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని రంగాపూర్ 76వ బూత్‌లో శనివారం సభ్యత్వ నమోదు కార్యక్రమము జిల్లా కార్యదర్శి కొత్త సుధాకర్‌రెడ్డి సమక్షంలో జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి మెరుగు సత్యనారాయణ ఓబిసి సీనియర్ నాయకులు వలపదాసు రవిశంకర్ సమక్షంలో రంగాపూర్ బూత్ అధ్యక్షులు నానాజీ, నవీన్ సమక్షంలో 52మంది బిజెపి సభ్యత్వాలు విజయవంతంగా చేర్పించారు.

7

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

జయశంకర్ భూపాలపల్లి

ఆదివారం | అక్టోబర్ 06, 2024 | www.navatelangana.com

యువ నేస్తం స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు కోలలు పంపిణీ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవపూర్ మండలంలోని రావల్లి కోట గ్రామంలో యువ నేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు కాట్రేవుల నవీన్ యాదవ్ మహిళలకు బతుకమ్మ కోలాటాలు పంపిణీ చేశారు. మహదేవ్‌పూర్ మండలం రావల్లికోట గ్రామంలో శనివారం రాత్రి బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ ఆడే ఆడపడుచులందరికీ కాట్రావుల నవీన్ యాదవ్ యువనేస్తం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ కోలలు పంపిణీ చేశారు. ఈకా ర్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు..బతుకమ్మ కోలలు పంపిణీ చేసినందుకు మహిళలందరూ కట్రావులనవీన్‌యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

మణుగూరు వరద బాధితులకు అండగా భూపాలపల్లి ఫోటోగ్రాఫర్ అసోసియేషన్

రూ.20 వేల ఆర్థికసాయం అందజేత..

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



భారీ వర్షాలకు నిరాశ్రయులైన కుటుంబాలకు భూపాలపల్లి ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అండగా ఉంటు ందని ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎండీ.రఫీ అన్నారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అన్ని మండలాల అధ్యక్షులు ఎండీ.రఫీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఇటీవల కురిసిన వర్షాలకు నిరాశ్రయులైన కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని అందించి వారి కుటుంబాల సహాయార్థం రూ.20వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందించారు. ఈకార్యక్రమంలో నాసాని సాగర్, మొగుళ్లపల్లి, దాసారపు సదానందం, టేకుమట్ల. ఎండీ. షేక్‌మదార్, ఘన్‌పూర్, ఎండీ. గులాంపాషా, మహాముత్తారం.మేకల రాజేష్ మహాదేవపూర్, చింతల మదనయ్య మలహర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలిని మర్యాద పూర్వకంగా మండల అధ్యక్షులు

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మండలం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా నూతనంగా నియామకమైన మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ శనివారం భూపాలపల్లి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ గండ్ర జ్యోతి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. చిట్యాల మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నూతనంగా నియామకం చేసినందుకు భూపాలపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్, ఫ్లోర్‌లీడర్ నూనె రాజు, పట్టణ యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు, పాక్స్ మాజీ చైర్మన్ పూర్ణ చందర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు నవీన్, మండల నాయకులు వీరాస్వామి, పిట్ట సురేష్, రవీందర్, గండ్ర యువసేన నాయకులు శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు దుస్తులు పంపిణీ

నవతెలంగాణ-చిట్యాల:

మండలంలోని తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ కార్మికులకు దసరా పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, కారోబార్, ఫీల్డ్ అసిస్టెంట్లకు జత బట్టల చొప్పున అందజేశారు. సీనియర్ జర్నలిస్ట్ కొత్తపల్లి రాము సౌజన్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో స్థానిక సంస్థల ప్రతినిధులు లేకపోవడంతో లోటు ఏర్పడిందని గమనించి, కార్మికులు గ్రామంలో ఎన్నో పారిశుద్ధ కార్యక్రమాలు చేస్తున్నారన్నారు అలాంటి వారికోసం బతుకమ్మ, దసరా పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఉద్దేశంతో దుస్తుల పంపిణీ చేయడం జరిగిందన్నారు కార్మికులు దసరా బతుకమ్మ పండుగను సుఖశాంతులతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గజ్జి రవి, ప్రధాన కార్యదర్శి గోలకొండ మహేష్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి గోపగాని శివ, గ్రామ యూత్ అధ్యక్షుడు కలవేన ప్రవీణ్, సీనియర్ నాయకులు పువాటి వెంకన్న, గోపగాని చిన్న వెంకటేశ్వర్లు, నీరటి నారాయణ, ఎలగొండ చిరంజీవి, అరెల్లి యోగానందం, రాజేందర్, నరేష్, ఎలగొండ శ్రీకాంత్, కొర్రి మైసయ్య, జన్నె రవి, కొర్రి సాంబశివుడు, జన్నె రవి, కొర్రి నర్సయ్య, పెండ్లి రవి తదితరులు పాల్గొన్నారు.

గర్భ గౌరీ దేవి ఆలయంలో భక్తులకు అన్నదానం..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవ్‌పూర్‌లోని శ్రీగర్భగౌరీ దేవి ఆలయంలో తసర్ కాలనీలో శనివారం శ్రీదేవి శరన్నవరాత్రుల పురస్కరించుకొని మూడవరోజు అన్నపూర్ణ దేవి అలంకరణలో భాగంగా నేటి అన్నదాత ప్రముఖ జర్నలిస్టు శివ నాద్రీ ప్రమోద్ కుమార్ సహకారంతో ఆలయం ప్రాంగణంలో శనివారం మహాఅన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా హైడ్రాను ఏర్పాటు చేయాలి



సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేపల్లి మల్లేష్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

భూపాలపల్లి జిల్లా కేంద్రం తో పాటు అన్ని మండల కేంద్రాలకు అన్ని గ్రామాలకు హైడ్రా ఏర్పాటు చేసి చెరువు శిఖం భూములను ఆక్రమించి అక్రమ కట్టడాలు నిర్మించిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని సీపీఐఎంఎల్ లిబరేషన్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ కార్యదర్శి చంద్రగిరి శంకర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సీపీఐఎం ఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం హైడ్రాకు చట్టబద్ధత కల్పించి అన్యాక్రాంతంగా ఆక్రమించుకున్న చెరువు శిఖం భూములను, చెరువులను రెవెన్యూ అధికారులతో సర్వే నిర్వహించి జిల్లా వ్యాప్తంగా చెరువు శిఖం భూములను ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకుని అక్రమంగా నిర్మించిన కట్టడాలను కూల్చివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నిరుపేదలకు చట్టబద్ధత కల్పించి పట్టాలు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసా విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి శీలపాక నరేష్, పోషాలు, కనకం సుమన్, రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

పల్లెల్లో దొరల అహంకారం మారలేదు

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా ఇన్‌ఛార్జ్ అంబాల చెంద్రమొగిలి

నవతెలంగాణ-మల్హర్ రావు

స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళు గడుస్తున్నా పల్లెల్లో ఇంకా దొరల అహంకారం, పెత్తందారుల వైఖరి మారడంలేదని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ భూపాలపల్లి జిల్లా ఇన్‌ఛార్జ్ అంబాల చెంద్రమొగిలి ఆరోపించారు. మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన నిరుపేద మహిళల ఇల్లును ఇదే గ్రామానికి చెందిన కొందరు పెత్తందారుల వర్గానికి చెందిన దొరలు కూల్చడంపై మండిపడ్డారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు చిన్నపెళ్లి రమాదేవి, చిన్న పెళ్లి రాజేశ్వరి, వారి కూతురు వికలాంగురాలు రుద్రారం గ్రామంలో గత 30 సంవత్సరాలుగా నివసిస్తున్నారని, వీరు పూసవెర్ల వర్గానికి చెందిన నిరుపేదలు జీవన విధానం కోసం గాజులు అమ్ముకుంటూ బతుకుతున్న



నేపథ్యంలో రామినేని రాజారావు, రామినేని భాస్కరరావు అనే వ్యక్తులు ఇల్లును కూల్చడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు కూల్చుతున్నారని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పోలీస్ స్టేషన్ ముందు పురుగుల మందు డబ్బాతో ఆందోళన చేసినా పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. న్యాయం చేయాల్సిన పోలీస్ అధికారులు పేదల వైపు కాకుండా పెత్తందారుల వైపు ఉండడం సరికాదన్నారు.ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు, రెవెన్యూ, పంచాయతీ అధికారులు పట్టించుకొని పేదలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో ఎమ్మెస్పీ జిల్లా నాయకులు నోముల శ్రీనివాస్ మాదిగ, మహజన సోషలిస్ట్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గాజుల భిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లి బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మారుపాక లచ్చయ్య మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి, మండల అధ్యక్షులు కేసారపు నరేష్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు దోర్నాల రాజేందర్ మాదిగ, వేమునూరు జక్కయ్య మాదిగ, దళిత బంధు సాధన సమితి జిల్లా అధ్యక్షులు సంపత్ మాదిగ, మోతే సమ్మయ్య మాదిగ, కాటారం మండల అధ్యక్షులు మంథని చిరంజీవి మాదిగ, మహాముత్తారం మండల అధ్యక్షులు పులియాల రాజయ్య మాదిగ పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



బతుకమ్మ సంబురాలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నారాయణ బాబు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సెషన్స్ కోర్టు ప్రాంగణంలో న్యాయవా దులు కోర్టు సిబ్బందితో కలిసి బతుకమ్మ పూజలు చేసి ఆటపా టలతో బతుకమ్మ పండుగను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కె.జయరాం రెడ్డి, జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అనితావని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏదులాపురం శ్రీనివాస్, అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల మహేందర్, న్యాయవాదులు వలబోజు శ్రీనివాస చారి, వేషాల రవీందర్, రత్నం కిరణ్, వేషాల అనిల్, సంగెం రవీందర్, ప్రియాంక, సుధారాణి, కవిత, తదితరులు పాల్గొన్నారు.

సువిద్య డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల: -

తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకున్న బతుకమ్మ వేడుకల్ని మండల కేంద్రంలోని సువిద్య డిగ్రీ కళాశాలలో శనివారం బతుకమ్మ ఆటపాటలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కందికొండ రాజు ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థిని విద్యార్థులు బతుకమ్మ ఆట పాటలతో నత్యాలు చేస్తూ అలరించారు. ఈవేడుకలు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈకార్యక్రమములో కళాశాల ఇన్‌ఛార్జ్ నోముల వేణు, అధ్యాపక బందం లోకేందర్ , ప్రియతమ కుమార్, మమత, శ్రీలత, రజిత, ప్రీతిలు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన నేత కాకా

నవతెలంగాణ-మల్హర్ రావు



పేదల జీవితాల్లో వెలుగులు నింపిన గొప్ప నేత కాకా అని జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ దేవి అన్నారు. వెంకట స్వామి జయంతి వేడుకల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కాకా జయంతి వేడుకలు శనివారం నిర్వహించారు. కేంద్రమంత్రిగా ఉంటూనే పేదల పక్షాన పోరాటం చేశారన్నారు. తెలంగాణ కోసం క్షేత్రస్థాయిలో ఉద్యమం చేసినట్లుగా తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ ముందుకు నడవాలన్నారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపీపీ కుటుంబానికి పుట్ట పరామర్శ..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవ్‌పూర్ మండలం బొమ్మపూర్ గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ బండం పుష్పలత ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా శనివారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, మహదేవ్‌పూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాబు, పార్టీ యూత్ అధ్యక్షులు హలీం ఖాన్, పార్టీ నాయకులు జాగ్రత్త మహేష్, కార్యంగాల బాబురావు రేవల్లి రాజశేఖర్ తదితరులు ఉన్నారు.